మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 194 | సోమవారం 20- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028




## జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం.. 12 మంది మృతి



# టోక్యోలో సింధు తుఫాన్..



### చరిత్ర సృష్టించిన భారత స్టార్ షట్లర్

**జపాన్ ఓపెన్‌లో సింధు ఛాంపియన్ - తొలి భారత విజేతగా చరిత్ర**

**ఫైనల్లో యమగుచిపై విజయం - 21-17, 21-17తో సింధు ఆధిపత్యం**

**ఏడేళ్ల తర్వాత సూపర్-750 టైటిల్ - రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ కిరీటం**

ఏడేళ్లుగా ఎదురుచూస్తున్న పెద్ద టైటిల్ ఎట్టకేలకు పీవీ సింధు చేతికి చేరింది. ఆతిథ్య దేశం అభిమానుల మధ్య, నాలుగుసార్లు జపాన్ ఓపెన్ విజేత అకానే యమగుచిని ఆమె సొంతగడ్డపైనే ఓడించి భారత స్టార్ షట్లర్ ఘన విజయం సాధించింది. జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో తొలిసారి విజేతగా నిలవడమే కాదు.. ఈ ఘనత సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. టోక్యో మెట్రోపాలిటన్ జిమ్నేషియంలో ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో సింధు 21-17, 21-17తో అకానే యమగుచిపై ఆధిపత్యం చాటింది. తొలి గేమ్‌లో ఇద్దరూ హోరాహోరీగా తలపడినా.. 17-17 సమయానికి సింధు తన అనుభవాన్ని చూపించింది. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను తన ఖాతాలో వేసుకుంది. అదే మ్యాచ్‌కు కీలక మలుపుగా మారింది. రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా ఆడింది. ఆరంభంలోనే ఆధిక్యం సాధించి యమగుచిపై ఒత్తిడి పెంచింది. మధ్యలో జపాన్ స్టార్ పుంజుకుని స్కోరు 18-17కు తీసుకొచ్చినా.. కీలక సమయంలో సింధు ఏమాత్రం తడబడలేదు. వరుస పాయింట్లతో మ్యాచ్‌ను ముగించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. స్వదేశీ అభిమానుల హర్షధ్వానాల మధ్య యమగుచిని నిలువరించడం సింధు విజయానికి మరింత ప్రత్యేకత తీసుకొచ్చింది. ఈ టైటిల్‌తో సింధు రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో మళ్లీ ఛాంపియన్‌గా నిలిచింది. గతంలో 2024 డిసెంబరులో సయ్యద్ మోదీ టోర్నీ గెలిచిన తర్వాత ఆమెకు ఇదే తొలి వరల్డ్ టూర్ టైటిల్. అంతేకాదు.. సూపర్-750 లేదా అంతకంటే ఉన్నత స్థాయి టోర్నీల్లో ఏడేళ్ల తర్వాత మళ్లీ విజేతగా నిలిచి తన పునరాగమనాన్ని ఘనంగా చాటింది. ఈ టైటిల్ సాధించే క్రమంలో సింధు అత్యున్నత స్థాయి ఆటను ప్రదర్శించింది. ప్రీక్వార్టర్స్‌లో ప్రపంచ ఐదో ర్యాంకర్ హాన్ యూయేను ఓడించింది. ఆ తర్వాత టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత చెన్ యూఫైపై అద్భుత విజయం సాధించింది. ఫైనల్లో యమగుచిని మట్టికరిపించి జపాన్ ఓపెన్ ట్రోఫీని ముద్దాడింది. ఒకప్పుడు ప్రపంచ బ్యాడ్మింటన్‌ను శాసించిన సింధు మళ్లీ తన పాత లయను అందుకుంటోందనే సంకేతాలను ఈ టోర్నీ స్పష్టంగా చూపించింది.

# అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు..

అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

ఎన్‌సీపీఐకి ఆహ్వానంపై అభ్యంతరం

స్పీకర్ గుర్తింపు లేదన్న తృణమూల్

వెబ్‌సైట్‌లో ఇంకా టీఎంసీ సభ్యులే

రెబల్ ఎంపీల పార్టీపై వివాదం

ఆహ్వానానికి కృతజ్ఞత తెలిపిన ఎన్‌సీపీఐ



## 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు



నిన్న జాతీయ సినీ అవార్డులు ప్రకటించిన కేంద్రం

విజేతలపై అభినందనల వర్షం

తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలు గర్వకారణమన్న ముఖ్యమంత్రి

కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి మూలస్తంభాలని వ్యాఖ్య

తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్ష

## రామాయపట్నం పోర్టుపై జగన్ ట్వీట్...

### కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్

భారీ నష్టానికి పోర్టును ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపణ

రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ

టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు

ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్

రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన

# రామమందిరం విరాళాల కేసు.. మోదీకి రాహుల్, ఖర్గే లేఖ

స్వతంత్ర దర్యాప్తునకు డిమాండ్

ట్రస్ట్ లెక్కలు బహిర్గతం చేయాలన్న కాంగ్రెస్

భక్తుల్లో మోసపోయామన్న భావన కలుగుతోందని వెల్లడి

ప్రధాని మౌనం సరికాదన్న కాంగ్రెస్ అగ్రనేతలు

నియామకాలు కేంద్రం ఆధ్వర్యంలోనే జరిగాయని వ్యాఖ్య



# ఏపీలో మళ్లీ కరోనా కలకలం..

**క్యాన్సర్ చికిత్స పొందుతున్న బాలుడికి, డయాలసిస్ చేయించుకుంటున్న బాలికకు పాజిటివ్**

**వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్**

**ఆందోళన వద్దని చెబుతున్న ఆరోగ్య శాఖ అధికారులు**

ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ కేసులు మళ్లీ స్వల్పంగా పెరుగుతున్నాయి. తాజాగా నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో రెండు కొత్త కేసులు వెలుగులోకి రావడం కొంత ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.




# గాంధీభవన్‌కు రావొద్దు..

### నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,



ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు

ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన

గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక

# రెవెన్యూ అధికారుల ‘భూ మాయ’

సాధారణంగా తప్పు చేసినవారిపై చర్యలు తీసుకుంటారు. బాధితులకు న్యాయం చేస్తారు. రెవెన్యూ శాఖలో మాత్రం ఇది ‘రివర్స్’! ఇక్కడ అధికారులు తప్పు చేస్తారు. వారు చేసిన ‘తప్పు’ను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత మాత్రం రైతులది. ఇదేం వైచిత్రమో! భూమి రికార్డులు.. రైతులు, హక్కుదారులవి. వాటికి కాపాలాదారు రెవెన్యూ అధికారి. కానీ రెవెన్యూ అధికారులు ఇష్టానుసారం భూ రికార్డులు మార్చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా ప్రైవేటు భూమిని ఇతరులకు ధారాదత్తం చేసేస్తున్నారు. ఓ రైతు భూమిని మరొకరి ఖాతాలో వేస్తున్నారు. అసలు భూమే లేకున్నా ఉన్నట్టుగా రికార్డులు సృష్టిస్తున్నారు. తప్పులు చేసిన అధికారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు చాలా అరుదు. కంచే చేను మేస్తే న్యాయం చేసేది ఎవరు? రైతులకు, హక్కుదారుల భూములకు భద్రత ఎలా ఉంటుంది? రాష్ట్రంలో సగటు రైతు నుంచి గవర్నర్ స్థాయి వ్యక్తి వరకు వేధిస్తున్న




నోటీసులు లేకుండా రికార్డుల తారుమారు

వెబ్‌ల్యాండ్‌లో రాంగ్ ఎంట్రీలు

భూమే లేకున్నా ఉన్నట్లుగా నమోదు

ప్రైవేటు భూమి ఇష్టానుసారం ధారాదత్తం

ఓ రైతు భూమి మరొకరి ఖాతాలోకి

పరిష్కరించుకునే భారం బాధితులపైనే

భూమిపై హక్కు ఉన్నా.. అధికారుల దయ ఉండాల్సిందే

రెవెన్యూ అధికారుల అడ్డగోలుతనం

తప్పు చేస్తున్న అధికారులపై చర్యలేవీ? భయం లేకపోవడమే అసలు సమస్య

నంది పత్రిక

సోమవారం 20 - 07 -2026

# ఏపీలో మళ్లీ కరోనా కలకలం.. నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో కొత్త కేసులు

వివరాల్లోకి వెళ్తే, నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం నిడిగుంటపాలెంకు చెందిన మూడేళ్ల బాలుడు క్యాన్సర్ చికిత్స నిమిత్తం పుదుచ్చేరిలో ఉండగా, అతనికి కరోనా సోకినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాగా, బాలుడి కుటుంబ సభ్యులకు, సమీప బంధువులకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్ అని తేలింది.మరోవైపు, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం రోలపాడుకు చెందిన 13 ఏళ్ల బాలిక కిడ్నీ సంబంధిత సమస్యలతో విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో డయాలసిస్ చేయించుకుంటోంది. జ్వరం, ఇతర లక్షణాలు కనిపించడంతో వైద్యులు పరీక్షలు నిర్వహించగా, ఆమెకు కోవిడ్ పాజిటివ్‌గా తేలింది. దీంతో బాలికను వెంటనే ఐసోలేషన్ వార్డుకు తరలించారు. ఆమె కుటుంబ సభ్యులకు నిర్వహించిన పరీక్షల్లో కూడా నెగటివ్ అని నిర్ధారణ అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 26 నుంచి జులై 16 మధ్య కాలంలో మొత్తం 12 కోవిడ్ కేసులు, నాలుగు మరణాలు నమోదయ్యాయి. కడప జిల్లాలో అత్యధికంగా 8 కేసులు నమోదు కాగా, గుంటూరులో రెండు, విశాఖపట్నం, కాకినాడ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కేసులు వెలుగు చూశాయి. మరణించిన వారంతా రక్తపోటు, మధుమేహం, కిడ్నీ వ్యాధుల వంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారేనని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతానికి కేసుల వ్యాప్తి తీవ్రంగా లేనందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది.

# ఓడలరేవు బీచ్‌లో విషాదం: సముద్రంలో మునిగి ముగ్గురు యువకుల మృతి

కోనసీమ జిల్లాలో ఆదివారం సాయంత్రం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అల్లవరం మండలం ఓడలరేవు సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు అలల ఉద్ధృతికి గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది. వివరాల్లోకి వెళితే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన తొమ్మిది మంది కుటుంబ సభ్యులు ఆదివారం పిక్నిక్ కోసం ఓడలరేవు బీచ్‌కు వెళ్లారు. వీరిలో అరవింద్ (23), శ్రీరామ్ (17), మంచిల సాయి సముద్రంలో స్నానానికి దిగారు. అయితే, అలల తాకిడికి వారు అదుపుతప్పి సముద్రంలో కొట్టుకుపోయారు.దీంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. మత్స్యకారుల సహాయంతో గాలించగా, అరవింద్, శ్రీరామ్ మృతదేహాలు లభ్యమయ్యాయి. గల్లంతైన మరో యువకుడు సాయి మృతదేహాన్ని కూడా వెలికితీశారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో చదువు, ఉద్యోగాల నిమిత్తం ఉంటూ ఇటీవలే సెలవులపై సొంత గ్రామానికి వచ్చిన యువకులు ఇలా ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకేసారి ముగ్గురు యువకులు మృతి చెందడంతో మాచవరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సముద్ర తీరంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశం వివాదంలో చిక్కుకుంది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన రెబల్ ఎంపీలు ఏర్పాటు చేసిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)కి ఆహ్వానం పంపడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు సమావేశాన్ని బహిష్కరించాయి. గుర్తింపులేని పార్టీని అఖిలపక్ష సమావేశానికి ఎలా పిలిచారని ప్రశ్నించాయి.తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్ అధికారిక గుర్తింపు లేని పార్టీకి సమావేశంలో చోటు కల్పించడం సరికాదన్నారు. పార్లమెంట్ అధికారిక వెబ్‌సైట్‌లో ఇప్పటికీ ఆ పార్టీ ఎంపీలు తృణమూల్ సభ్యులుగానే నమోదై ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో వారికి ప్రత్యేక పార్టీ హోదాతో ఆహ్వానం పంపడం అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.తృణమూల్‌కు చెందిన సుమారు 20 మంది రెబల్ ఎంపీలు ఇటీవల నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరారు. అయితే ఆ పార్టీకి ఇంకా అధికారిక గుర్తింపు లభించలేదు. ఈ అంశమే ఇప్పుడు అఖిలపక్ష సమావేశం చుట్టూ రాజకీయ చర్చకు దారి తీసింది. మరోవైపు ఎన్‌సీపీఐ పార్లమెంటరీ పక్ష నేత కాకోలి ఘోష్ దస్తిదార్ స్పందించారు. తమ పార్టీకి అఖిలపక్ష సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్‌లో తమ అభిప్రాయాలు వినిపించే అవకాశంగా దీన్ని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. విజేతలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.

తెలుగు సినీ పరిశ్రమకు చెందిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణుల అసాధారణ ప్రతిభ మన సినిమాకు గొప్ప గర్వకారణంగా నిలిచిందని చంద్రబాబు కొనియాడారు. “కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి, వారసత్వానికి బలమైన మూలస్తంభాలు. తెలుగు సినిమా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తరతరాలకు స్ఫూర్తినివ్వాలి“ అని ఆయన తన పోస్టులో ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవార్డులు గెలుచుకున్న వారందరూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన పోస్ట్‌లో ప్రముఖ నటులు మమ్ముట్టి, యామీ గౌతమ్, కార్తీక్ ఆర్యన్, నిహారిక కొణిదెల, దర్శకుడు సుకుమార్‌లను ట్యాగ్ చేయడం విశేషం. దీంతో పాటు ‘పుష్ప 2’, ‘కల్కి 2898 ఏడీ’, ‘లక్కీ భాస్కర్’ వంటి ప్రతిష్ఠాత్మక చిత్రాల హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

# రెవెన్యూ అధికారుల ‘భూ మాయ’

ప్రశ్నలివి. అధికారులు తప్పులు చేసి వాటిని సరిదిద్దుకొమ్మని రైతులపై భారం వేసేస్తున్నారు. దీంతో రైతులు కాళ్లరిగేలా అధికారులు, కోర్టుల చుట్టూ తిరగాల్సిందే. ఈ పరిస్థితి ఎందుకొచ్చింది? ఏం చేస్తే మార్పు వస్తుంది? ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్న సంస్కరణలు రెవెన్యూలో సాధ్యమవుతాయా? రైతు, భూమి హక్కుదారుల ప్రయోజనాలే పరమావధిగా రెవెన్యూ శాఖ మారగలదా? అన్నీ సందేహాలే. రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది రైతులు భూ సమస్యలతో సతమతమవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మచ్చుకు కొన్ని ఉదంతాలు..

**రాజు భూమికే దిక్కులేదు** 2021లో రీ సర్వే జరుగుతున్న సమయం అది. సర్వే సరిహద్దుల చట్టం-1923 ప్రకారం రైతులకు నోటీసులు ఇచ్చి భూముల కొలతలు వేయాలి. ఆ సమయంలో విజయనగరంలోని మహారాజుపేటలో సర్వే నంబర్ 569లో గజపతి రాజుల కుటుంబానికి చెందిన 4.60 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారి ప్రభుత్వ ఖాతాలో వేశారు. ఆ తర్వాత ఆ భూమి క్లాసిఫికేషన్ ఏడబ్ల్యూడీ(అసెస్డ్ వేస్ట్ డ్రైల్యాండ్)గా మండల స్థాయిలోనే మార్చేశారు. 2021 ఫిబ్రవరి వరకు అది ప్రైవేటు భూమి. ఆ తర్వాత ప్రభుత్వ భూమిగా మారింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ తప్పిదం జరిగింది. ఇది రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదమని ప్రస్తుత గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ఆరోపిస్తున్నారు. 2021 నుంచి ఈ వివాదం సాగుతోంది. గజపతి రాజుల భూ సమస్యకు పరిష్కారం అధికారులే చూపాలి. తప్పు చేసిన రెవెన్యూ అధికారే రికార్డును సరిదిద్దాలి. కానీ ఆ పని చేయకుండా ఆ భూమిని వైసీపీ ఆఫీసు కోసం కేటాయించారు. ఇప్పుడు దానిపై అనేక న్యాయ చిక్కులు కూడా వచ్చిపడ్డాయి. తన భూమి వెనక్కి ఇవ్వాలని అశోక్ గజపతిరాజు కోరుతున్నారు. విజయనగరం కలెక్టర్, సీసీఎల్ఏ, రెవెన్యూ కార్యదర్శిని ప్రభుత్వ స్థాయిలో సమావేశపరచి ఓ నిర్ణయం తీసుకుంటే ఆ భూమి ఆయనకే దక్కుతుంది. కానీ ప్రభుత్వం ఆ పని చేయడం లేదు. భూమి కోల్పోయిన అశోక్ గజపతిరాజే చట్టప్రకారం పోరాటం చేయాలని రెవెన్యూ శాఖ చెబుతోంది. అంటే.. తన భూమిని అన్యాయంగా ప్రభుత్వ భూమిగా నమోదు చేశారని, అది తన సొంత భూమేనని ఆయన ఆర్డీవో లేదా జాయింట్ కలెక్టర్ కోర్టులో అప్పీల్ చేసుకోవాలట. అక్కడ తన వాదనలు వినిపించి ఆ భూమి తనదేనని నిరూపించుకునే పత్రాలు సమర్పించాలని చెబుతోంది. అక్కడా ఆయనకు న్యాయం దక్కకపోతే చివరగా న్యాయపోరాటం చేయాలని అంటోంది. అంతేకానీ సమస్యను పరిష్కరించే బాధ్యత మాత్రం రెవెన్యూ శాఖ తీసుకోవడం లేదు. రెవెన్యూ అధికారులు తప్పులు చే స్తే.. హక్కుదారులు ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరగాలనే కొత్తవిధానం తీసుకొచ్చారన్నమాట.

**అధికారుల అండతో..** విశాఖలోని మధురవాడలో గజం భూమి ధర లక్షల్లో ఉంటుంది. ఇద్దరు నేతల ప్రోద్బలంతో ఓ రెవెన్యూ అధికారి ఓ ప్రైవేటు వ్యక్తి పేరిట అక్కడి సర్వే నంబర్ 269లో కొత్తగా 14వ సబ్ డివిజన్ సృష్టించి 4.60 ఎకరాల భూమిని నమోదు చేశారు. 2024 ఎన్నికల సమయంలో గుట్టుగా ఈ పనిచేశారు. ఇప్పుడు ఆ భూమిని వెబ్‌ల్యాండ్‌లో 14వ సబ్‌డివిజన్‌గా నమోదు చేశారు. కాబట్టి తన భూమి ఎక్కడుందో చూపించాలని ప్రైవేటు వ్యక్తితో ఒత్తిళ్లు తీసుకొస్తున్నారు. ఆయన కోరుతున్న భూమి విలువ రూ.130 కోట్ల పైమాటే. ఇదంతా బోగస్ అని, తప్పుడు రికార్డు సృష్టించి వెబ్‌ల్యాండ్‌లో ఎంట్రీలు చేశారని భీమిలి తహశీల్దార్ 2024 జూలైలోనే కలెక్టర్‌కు నివేదించారు. వెంటనే ఆ వెబ్‌ల్యాండ్ ఎంట్రీని తొలగించాలని, ఆ సర్వే నంబర్‌పై ఎలాంటి లావాదేవీలు జరగకుండా చూడాలని జిల్లా రిజిస్ట్రార్‌కు తహశీల్దార్ లేఖలు రాశారు. కానీ ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికీ రెవెన్యూ రికార్డుల్లో ఆ తప్పును కొనసాగిస్తున్నారు. అంటే.. అధికారులకు నచ్చితే ఎలాంటి తప్పునైనా సరిదిద్దకుండా కొనసాగిస్తారనేదానికి ఇదో ఉదాహరణ.

**ఓ మహిళా రైతు ఆవేదన** తిరుపతి రూరల్ మండలం కేసీపేటలో ఓ మహిళా రైతుకు సర్వే నంబర్ 366, 375, 376లో 4 ఎకరాల భూమి ఉంది. భూముల రీ సర్వే చేసే సమయంలో ఈ రైతు భూమిలో కొంత భాగాన్ని పక్కనే ఉన్న మరో రైతు ఖాతాలో వేశారు. ప్రస్తుతం ఇక్కడ ఎకరం 8-10 కోట్ల పైమాటే. బాధిత రైతు విమలమ్మ రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఏ అధికారి కూడా స్పందించడం లేదు. నోటీసులు ఇస్తున్నారు కానీ న్యాయం చేయడం లేదు. ఇదేమని అడిగితే కోర్టుకు వెళ్లాలని రెవెన్యూ అధికారులు ఉచిత సలహాలు ఇస్తున్నారు. వాస్తవానికి రైతుకున్న భూమిని తగ్గించింది రెవెన్యూ అధికారులు. ఆ తప్పును సరిదిద్దాల్సింది కూడా వారే. ఆ మహి ళా రైతు తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, ఇతర అధికారుల చుట్టూ తిరిగినా ఊరట లభించడం లేదు. భూమి విలువైనది కాబట్టి ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన తప్పా? లేక యాదృశ్చికంగా జరిగిందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**తప్పులు చేసినా ఊరట** ప్రభుత్వ, ప్రైవేటు భూముల రికార్డుల విషయంలో భారీగా తప్పులు జరిగిపోతున్నాయి. ప్రభుత్వం గుర్తించిన కీలకమైన కేసుల్లో చర్యలు ఉంటున్నాయి.

ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్నా లేక రికార్డు తారుమారు చేసినా వెంటనే చర్యలు తీసుకుంటుంది. అదే ప్రైవేటు భూమిని అక్రమంగా ప్రభుత్వ ఖాతాలో వేసిన కేసుల్లో చర్యలు తీసుకోవడం లేదన్న ఫిర్యాదులున్నాయి. ఇటు అధికారులపై కనీస చర్యలు ఉండటం లేదు. ఒకవేళ ఎక్కడైనా తప్పులు తేలితే రెవెన్యూ కార్యదర్శి,

సీసీఎల్ఏ స్థాయిలో చర్యలు తీసుకున్నా.. అధికారులు రెవెన్యూ మంత్రి కోర్టులో అప్పీల్ చేసి శిక్షల నుంచి తప్పించుకుంటున్నారు. ఇటీవలి కాలంలో రెవెన్యూ మంత్రి కోర్టు 18 మంది అధికారులకు ఊరట ఇవ్వడం సంచలనంగా మారింది. ఇందులో సింహాచలం, అడవి వరం భూముల కేసుల్లో క్రమశిక్షణా చర్యలు ఎదుర్కొన్న కీలక అధికారులు కూడా ఉన్నారు. తప్పులు చేసిన వారికి పైస్థాయిలో

ఊరట లభిస్తే ఇక వారిలో భయం ఎక్కడ ఉంటుందన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎవరో ఒకరు కాపాడుతారన్న ధీమానే కొందరు అధికారులు మరింత విచ్చలవిడిగా తప్పులు చేసేలా చేస్తోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# హైదరాబాద్ జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం.. ట్రైనీ ఐపీఎస్ పై కేసు

**హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో దారుణ ఘటన**

**మహిళా ఐపీఎస్ ట్రైనీపై లైంగిక వేధింపులకు పాల్పడిన సహోద్యోగి**

**ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**కత్తితో బెదిరించి, అభ్యంతరకర వీడియోలు తీశాడని బాధితురాలి ఫిర్యాదు**

**బాధితురాలి భర్తకే ఆ వీడియోలను పంపినట్లు ఆరోపణలు**

దేశంలోనే అత్యున్నత పోలీస్ శిక్షణా కేంద్రమైన హైదరాబాద్ లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ (ఎస్వీపీఎన్‌పీఏ)లో ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న తీవ్ర ఆరోపణలపై ఉదయ్ కృష్ణారెడ్డి అనే ట్రైనీ ఐపీఎస్‌పై కేసు నమోదైంది. ఈ ఘటన పోలీస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.వివరాల్లోకి వెళితే, అకాడమీలో శిక్షణ పొందుతున్న ఒక ఐపీఎస్ ప్రొబేషనర్, తన సహోద్యోగి అయిన ఉదయ్ కృష్ణారెడ్డి తనను కొంతకాలంగా వేధిస్తున్నాడని అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు తనకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో పాటు, మానసికంగా వేధిస్తూ, దుర్భాషలాడుతున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో జూలై 9న నిందితుడు తనను బలవంతంగా ఒక గదిలోకి లాక్కెళ్లాడని, జుట్టు పట్టుకుని మెడపై కత్తి పెట్టి బెదిరించాడని బాధితురాలు ఆరోపించారు. అంతేకాకుండా, ఆమె ప్రైవేట్ వీడియోలను బలవంతంగా చిత్రీకరించి, ఆమె మొబైల్ ఫోన్ లాక్కుని, ఆ వీడియోలను ఆమె భర్త వాట్సాప్‌కు పంపాడని ఫిర్యాదులో వివరించారు. బాధితురాలి ఫిర్యాదు స్వీకరించిన అత్తాపూర్ పోలీసులు, నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 74, 75, 77, 315(2)తో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 66(ఇ) కింద కేసు నమోదు చేశారు.

# జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం.. 12 మంది మృతి

**జమ్మూ కశ్మీర్‌లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విరిగిపడిన కొండచరియలు**

**12 మంది ప్రాణాలు కోల్పోయిన వైనం**

**పూంచ్, రాజౌరీ జిల్లాల్లో తీవ్ర ఆస్తి నష్టం నిరసన రద్దు చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీఎం ఇంకా పలువురి ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న సహాయక చర్యలు**

జమ్మూ కశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలు పూంచ్, రాజౌరీలలో ఆదివారం కురిసిన కుండపోత వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో మొత్తం 12 మంది మరణించారు. ఇంకా పలువురి ఆచూకీ తెలియరాలేదు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వందలాది ఇళ్లు, పాఠశాలలు ధ్వంసమవగా, భారీగా ఆస్తి నష్టం సంభవించింది.అధికారుల వివరాల ప్రకారం, పూంచ్ జిల్లాలో 9 మంది మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. రాజౌరీ జిల్లాలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గల్లంతయ్యారు, ఒకరు గాయపడ్డారు. గల్లంతైన వారి కోసం ఆర్మీ, పోలీసులు, స్థానిక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని సురన్‌కోట్ తహసీల్‌లో నష్టం తీవ్రంగా ఉంది. ఈ రెండు జిల్లాల్లో కలిపి 130కి పైగా ఇళ్లు, 18 పాఠశాలలు, అనేక వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ పూర్తిగా స్తంభించిపోయింది. వందలాది ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. సుమారు 127 కనాల్స్ విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా.

విషయం తెలియగానే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీలో తలపెట్టిన తన నిరసన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హుటాహుటిన జమ్మూకు చేరుకున్నారు. ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయక చర్యలను సమీక్షించారు. బాధితుల ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఇతర రాజకీయ నేతలు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.



# రామాయపట్నం పోర్టుపై జగన్ ట్వీట్...

రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు.

**మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం**నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన వివరించారు. ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

**పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు** రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు. అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు.వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

**రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం** ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

# రామమందిరం విరాళాల కేసు.. మోదీకి రాహుల్, ఖర్గే లేఖ

అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణలు రాజకీయంగా మరోసారి దుమారం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంయుక్తంగా లేఖ రాశారు. భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి కానుకల వినియోగంపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌లో రూ.వేల కోట్ల విరాళాల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయని లేఖలో పేర్కొన్నారు. భక్తులు విశ్వాసంతో సమర్పించిన కానుకలపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన వల్ల లక్షలాది మంది భక్తులు మోసపోయిన భావనలో ఉన్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ట్రస్ట్ ఏర్పాటును పార్లమెంట్‌లో ప్రధానమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ట్రస్ట్ సభ్యుల నియామకాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిగాయని పేర్కొన్నారు. ట్రస్ట్‌లోని పలువురు సభ్యులకు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌తో సంబంధాలు ఉన్నాయని లేఖలో ఆరోపించారు. మాజీ ప్రధాన కార్యదర్శి కూడా ప్రధానమంత్రికి సన్నిహితుడేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మౌనం సరికాదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై పూర్తిస్థాయి స్వతంత్ర విచారణకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నగదు, బంగారం, వెండి సహా భక్తులు సమర్పించిన అన్ని కానుకల లెక్కలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. పదవులు, పలుకుబడి చూడకుండా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. విరాళాల లెక్కల్లో అక్రమాలు జరిగి సుమారు రూ.7 కోట్ల విలువైన నగదు, నగలు దారి మళ్లినట్లు సమాచారమొచ్చిన తర్వాత ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ట్రస్ట్ ఖాతాల పరిశీలనతో పాటు నగదు లెక్కింపు కేంద్రాల పనితీరును కూడా ఆ బృందం పరిశీలిస్తోంది. ఈ కేసు పురోగతిపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు కూడా కోరింది. ఇప్పటివరకు ఆలయ సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు, ట్రస్ట్‌కు అనుబంధంగా పనిచేసే వ్యక్తులు కలిపి ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. నగదు లెక్కింపు సమయంలో భద్రతా లోపాలు, అనధికార ప్రవేశం జరిగినట్లు దర్యాప్తులో గుర్తించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నగదు లెక్కింపు కేంద్రాల్లో బయోమెట్రిక్ నమోదు, తప్పనిసరి తనిఖీలు, పోలీసు పర్యవేక్షణ వంటి అదనపు భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.

# సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలి

## నిధుల లభ్యత బట్టి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

## కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజా ప్రయోజనాల కోసం అందరూ పాటుపడాలని, ఏవైనా సమస్యలు ఉంటే సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శనివారం ఆయన గీతా ముఖర్జీ నగర్, రోడ్ నెం.5 లో కొన్ని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రహదారి సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ విభాగ అధికారులు సమన్వయంతో బాధితుడితో మాట్లాడి, రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అనురాగ్ ఎస్టేట్‌లోని పార్కు స్థలం, రహదారిని కమిషనర్ పరిశీలించారు. పార్కు స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, నడకబాట, విద్యుత్ దీపాలు, బెంచీల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. రహదారి నిర్మాణానికి సైతం చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మౌలిక వసతుల పనులకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని, నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాసన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.



# జగన్ సీఎం కావాలని అహోబిలంలో ప్రత్యేక పూజలు

**నంది పత్రిక ప్రతినిధి, ఖాజీపేట:** వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైఎస్ఆర్సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బయ్య యాదవ్, ఆర్ట్స్ కళాశాల మాజీ చైర్మన్ మద్దికే నాగేశ్వర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, ఓబులేష్ యాదవ్‌తో పాటు వారి మిత్రబృందం పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే రోజున అహోబిలం వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని గతంలో మొక్కుకున్నామని తెలిపారు. ఆ సంకల్పం నెరవేరాలని, రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన కొనసాగాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి విజయాన్ని ప్రసాదించాలని స్వామివారి ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో చీఫ్ జులై 19 నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూలై 20 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.



# "1100 కాల్ సెంటర్" సేవలు వినియోగించుకోండి..!

## డీఆర్వో మల్లికార్జునుడు

**కడప, బ్యూరో చీఫ్ జులై 19 నంది పత్రిక:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన "1100 కాల్ సెంటర్" సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో మల్లికార్జునుడు కోరారు. ఈ నెల 20వ తేదీన సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో 08562-244437 ల్యాండ్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. గతంలో ఇచ్చిన అర్జీల వివరాలు తెలుసుకోవడానికి 1100కు కాల్ చేయవచ్చని, అలాగే పీజీఆర్ఎస్‌కు వచ్చే వారు పాత అర్జీ రసీదు ఉంటే.. వెంట తీసుకురావాలని డీఆర్వో సూచించారు.

# శ్రీమతి గొడ్లవీటి ఆది లక్ష్మమ్మను పరామర్శించిన రెడ్యం దంపతులు.

## సంబంధిత వైద్యులు డా॥ఆబిద్, డా॥ఆసిఫ్ లతో మాట్లాడిన రెడ్యం.

**ఖాజీపేట జూలై 19 నంది పత్రిక ప్రతినిధి** ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామానికి చెంది, కమలాపురంలో ఉన్న గొడ్లవీటి సుబ్బరాయుడు సతీమణి శ్రీమతి గొడ్లవీటి ఆదిలక్షమ్మ ను శనివారం రాత్రి మోటర్ బైక్ ఢీకొనడంతో చేయి విరిగి, తీవ్ర గాయాలవడంతో పాటు కంటికి వద్ద గాయమైంది. ఆదిలక్షమ్మను కడప నగరంలోని ఎం ఎం ఆసుపత్రిలో చేర్చారు. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెడ్యం లక్ష్మీ ప్రసన్న లు ఎం ఎం ఆసుపత్రిలో శనివారం రాత్రి పరామర్శించారు. సంబంధిత వైద్యుడు, ఆర్థోపెడిక్ డా॥ఆబిద్ తో, కంటి వైద్య నిపుణుడు డా॥ఆసిఫ్ లతో రెడ్యం చర్చించి, సరైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఆమె త్వరిత గతిన కోలుకోవాలని రెడ్యం దంపతులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు మునెల్లి సుబ్బరాయుడు, మునెల్లి వెంకటసుబ్బయ్య (చిన్న), కడప గురుప్రసాద్, గొడ్లవీటి రవి, శ్రీమతి రెడ్యం సుజాత పాల్గొన్నారు.



# ఆత్మీయ విందులో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం సురబి గ్రామం కోమటిపేటలో ఆదివారం మధ్యాహ్నం పోత వారి కుటుంబం ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోత రమణ గారి ఆహ్వానం మేరకు విచ్చేసిన ప్రసాద్ బాబు గారికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం పరస్పర స్నేహభావాన్ని, ఐక్యతను ప్రతిబింబిస్తూ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో జడ్జి పూజలు

**పాణ్యం. జూలై 19 . (నంది పత్రిక ):** ప్రముఖ శైవ క్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సన్నిధిలో గుంటూరు జిల్లా జడ్జి కొల్లపూడి కిషోర్ ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి కృష్ణయ్య స్వామి సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి కి అభిషేక అర్చనలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వామండపం నందు శేష వస్త్రములతో పూలమాలతో ఘనంగా జడ్జి గొల్లపూడి కిషోర్ కు ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగమయ్య పురుషోత్తం రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భారత్‌లో నీటి భద్రత రాష్ట్రాల సమన్వయమే శాశ్వత పరిష్కారం

## సి.హెచ్. ప్రతాప్

**నంది పత్రిక:** భారత్‌లో నీటి కొరత భవిష్యత్తు సమస్య కాదు; వర్తమాన వాస్తవం. ప్రపంచ జనాభాలో సుమారు 18 శాతం మంది భారతదేశంలో నివసిస్తుండగా, ప్రపంచ మంచినీటి వనరుల్లో దేశానికి లభిస్తున్న వాటా కేవలం 4 శాతం మాత్రమే. ఈ అసమతుల్యతకు తోడు పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల విచక్షణారహిత వినియోగం దేశ నీటి భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. దేశంలో గంగా, గోదావరి, కృష్ణా, కావేరి, నర్మద వంటి ప్రధాన నదులు అనేక రాష్ట్రాల గుండా ప్రవహిస్తాయి. అయినప్పటికీ నదీజలాల పంపిణీ విషయంలో తరచూ వివాదాలు తలెత్తుతున్నాయి. నీటిని హక్కుల కోణంలో కాకుండా జాతీయ వనరుగా చూసే దృక్పథం పెంపొందితేనే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుంది. రాష్ట్రాల మధ్య సహకారం లేకుంటే వ్యవసాయం, పరిశ్రమలు, తాగునీటి సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతుంది. నీతి ఆయోగ్ విడుదల చేసిన సమగ్ర నీటి నిర్వహణ సూచిక ప్రకారం, దేశంలోని 600 మిలియన్లకు పైగా ప్రజలు అధిక లేదా తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అలాగే ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల మంది సురక్షిత తాగునీటి లభ్యత లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. మరోవైపు కేంద్ర భూగర్భ జల మండలి అంచనాల ప్రకారం, ప్రపంచంలో అత్యధికంగా భూగర్భ జలాలను వినియోగిస్తున్న దేశం కూడా భారతదేశమే. ఈ గణాంకాలు పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నదీ పరీవాహక ప్రాంతాల ఆధారంగా సమగ్ర నీటి నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాలి. వరదలు, కరవు పరిస్థితులను ముందుగానే అంచనా వేసే సాంకేతిక వ్యవస్థలు, రాష్ట్రాల మధ్య ప్రత్యక్ష సమాచార మార్పిడి, నీటి నిల్వల సమన్వయ నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, సూక్ష్మ సాగునీటి పద్ధతుల విస్తరణ, మురుగునీటి శుద్ధిపునర్వినియోగాన్ని జాతీయ ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉంది. నీటి వివాదాల్లో విజేతలు ఎవరూ ఉండరు; నష్టపోయేది దేశమే. సహకార సమాఖ్య స్ఫూర్తి, శాస్త్రీయ ప్రణాళిక, రాజకీయ సంకల్పం కలిసివస్తేనే నీటి భద్రత సాధ్యమవుతుంది. నీటిని పంచుకోవడంలో పోటీ కాకుండా భాగస్వామ్యాన్ని పెంపొందించడం, నదులను వివాదాలకు కాకుండా అభివృద్ధికి వారధులుగా మలచడం నేటి అత్యవసరం. భవిష్యత్ తరాలకు నీటి భద్రతను అందించాలంటే రాష్ట్రాల సమన్వయమే నిజమైన శాశ్వతపరిష్కారం. సి. హెచ్. ప్రతాప్ బాచిలర్స్ ఇన్ జర్నలిజం & మాస్కమ్యూనికేషన్స్( ఉస్మానియా)

# వై.ఎస్. సర్కార్ లో ఆక్వా, మత్స్య కార రైతాంగానికి పండగ.

**చంద్రబాబు నాయుడు సర్కార్ ఆక్వా,మత్స్య కార రైతాశీగాన్ని ముంచింది.**

**ఫెడ్, సీడ్, విద్యుత్ వ్యయాన్ని కూటమి ప్రభుత్వమే భరించాలి.**

**వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి.**

**ఖాజీపేట : నంది పత్రిక ప్రతినిధి** వై.ఎస్. జగన్ సర్కార్ ఐదేళ్ళలో ఆక్వా,మత్స్యకార రైతులు ఆర్థికంగా బరోసా కల్పించి పండుగ చేసిందని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శ, కమలాపురం నియోజక వర్గపరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి కొనియాడారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని ఆయన స్వగృహంలో ఆదివారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో మత్స్యకార కుటుంబాలకు బరోసా కల్పిస్తూ. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ప్రతి కుటుంబానికి పది వేల రూపాయల చొప్పున నేరుగా వారి ఖాతాల్లో జమచేసి వారి కుటుంబాలకు ఆసరాగా, అండగా నిలిచిందన్నారు. నేడు నారా చంద్రబాబు నాయుడు సర్కార్ లో ఆక్వా,మత్స్యకార రైతులను ఆర్థికంగా నడ్డి విరుస్తూ ఫీడ్ ధరలను ఏకంగా 20 నుంచి 40 శాతం వరకు పెంచిందని, సీడ్ దరలను ఏకంగా 40 శాతం పైబడి పెంచడం ద్వారా ఆక్వా,మత్స్యకారులను తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురిచేసిందని ఆయన నిశితంగా విమర్శించారు. జగన్ సర్కార్ విద్యుత్ వ్యయాన్ని పూర్తిగా తగ్గిస్తూ ప్రత్యేక సబ్సిడీలు కల్పించడం జరిగిందని,కానీ... కూటమి ప్రభుత్వంలో విద్యుత్ వ్యయన్ని 30 నుండి 40 శాతానికి పెంచడం ద్వారా వారిని పూర్తిగా నిరాశకు గురి చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం లో వైయస్సార్ మత్స్య కార భరోసా ద్వారా సముద్రంలో చేపల వేట పై ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు ఉండే 61 రోజుల నిషేధ కాలంలో మత్స్యకార కుటుంటాలకు జీవనోపాది కోసం అందించే ఆర్థికసాయం పథకాన్ని క్రమం తప్పకుండా ఐదేళ్ళపాటు అమలు పరిచి ఆక్వా,మత్స్యకార రంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేసిందన్నారు. 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మత్సకార బరోసా మెత్తాన్ని 20వేలకు పెంచుతామని నమ్మబలికి ఓట్లు దండుకుని, అమలు చేయకుండా వారిని నడి సముద్రంలో ముంచి వేసిందని ఆయన మండిపడ్డారు. గత జగన్ ప్రభుత్వంలో మత్స్యకార రైతాంగానికి ఆర్థిక బరోసా కల్పిస్తూ మత్స్య కార బరోసా, ప్రధాన మంత్రి మత్స్యకార సమృద్ధి యోజన, డీజిల్ సబ్సిడీ, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, ఆక్వా మౌలిక సదుపాయాలు, కోల్డ్ చైన్ మరియు ప్రాసెసింగ్ యూనిట్లు అనేకం నెలకొల్పి మత్స్యకార రైతాంగానికి ఆర్థికంగా బరోసా కల్పిస్తూ సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగు మతుల్లో ఆంధ్రప్రదేశ్ ను భారతదేశంలోనే అగ్రగామిగా నిలిపిందని అది వారిపట్ల జగన్ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచిందని ఆయన సవివరంగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాపితంగా సుమారు 1,15,460 మంది ఆక్వా రైతులు, 1, 86, 884 మంది మత్స్య కార రైతులు సముద్ర ఉత్పత్తులపై పూర్తిగా ఆధార పడి జీవనం సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ఆక్వా కల్చర్ లో నెంబర్ వన్ గా కొనసాగుతోందని, మన రాష్టం నుంచి సమారు 60 వేల కోట్ల రూపాయల విలువ చేసే వివిదరకాల ఎగుమతులు, వివిద రాష్ట్రాలకు, దేశాలకు సముద్ర ఎగుమతి జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఆక్వా ,మత్స్య కార రైతాంగానికి పీడ్, సీడ్, విద్యుత్ వ్యయాన్ని చంద్రబాబు నాయుడు సర్కార్ భరించి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాడు మీకు అండగా ఉంటాం అని ఇచ్చిన హామీ మేరకు, నేడు ఆ హామీని మాట తప్పకుండా నిలబెడుతూ మత్స్య కార కుటుంబాలకు 49 లక్షల చెక్కు ను వై.ఎస్ జగన్ నేడు పంపించారన్నారు. మాట తప్పని, మడమ తిప్పని జగన్ చెప్పాడంటే చేస్తాడంతే అని రెడ్యం స్పష్టం చేశారు.



# నేడు కర్నూలు నగరపాలక సంస్థలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'

## కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు.

అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా ఫ్ట్రజూం://పీవవనెశీయిఎ.ఖజూ.స్ర్తశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.



# రాయలసీమకు మరింత సేవ చేసే అదృష్టం, శక్తి ఇవ్వాలని ఆ దేవుళ్లను ప్రార్థిస్తున్నా.





## మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**కర్నూలు ప్రతినిధి. జూలై 19 . (నంది పత్రిక ):** నా రాయలసీమకు మరింత సేవ చేసే అదృష్టం, ఎక్కువ శక్తి ఇవ్వాలని ఆ దేవుళ్లను ప్రార్థిస్తున్నానని రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలు టి.జి.వి. కళాక్షేత్రంలో రచయిత పత్తి ఓబులయ్య రచించిన "సీమ రైతు కన్నీటి వేత" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రచయిత పత్తి. ఓబులయ్య రచించిన సీమ రైతు కన్నీటి వేత పుస్తకం ఆవిష్కరణ చేయడం, అది నాపేరుకు అంకితం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, రాయలసీమకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రైతుల కష్టాలు, సీమ ప్రాంత ప్రజల సమస్యలు సమాజానికి తెలియజేసే ఇటువంటి రచనలు మరింత అవగాహన కల్పిస్తాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, సీమ అభివృద్ధి పట్ల తమ కట్టుబాటు ఎల్లప్పుడూ కొనసాగుతుందన్నారు. పత్తి. ఓబుళపతి రచయితగా, కవిగా, పౌరాణిక కళాకారుడుగా, సాహిత్యంలో ఎంతో అనుభవం ఉందని, రాబోవు రాయలసీమ తరానికి, యువతకు మేలు చేసేవి, చైతన్య కలిగించే మరిన్ని పుస్తకాలు, పాటలు అవసరం అని బైరెడ్డి అన్నారు. కర్నూలు టి. జి. వి కళాక్షేత్రం ద్వారా భవిష్యత్ కళాకారులు తయారు కావాలని, ఇప్పటికే ఎన్నో అవార్డులు వచ్చాయని, మరిన్ని రావాలని బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ, రాయలసీమ ఉద్యమ నాయకులు టి. జి. వెంకటేష్ సమక్షంలో రచయిత పత్తి. ఓబుళపతి రచించిన సీమ రైతు కన్నీటి వేత పుస్తకం తనకు అంకితం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. రాయలసీమ యువత కోసం తాను కొత్త ప్రాజెక్టు నెలకొల్పి అన్ని రంగాల్లో రాయలసీమ ఉద్యమం బలోపేతం చేసి రాయలసీమకు నీళ్లు, నిధులు, నియమకాలు, సమాన వాటా సాధించేలా మా కొత్త ప్రాజెక్టు లక్ష్యంమని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో

పాల్గొన్న కళాకారులు, రచయితలు, కవులను, రాయలసీమ ఉద్యమకారులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి అభినందించారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య సదస్సు

**నంద్యాల ఐఎంఏ, కర్నూలు కామినేని జెమ్ కేర్ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త నిర్వహణ**

**వక్తలుగా పాల్గొన్న క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కొల్లా మోహన్ రెడ్డి, క్యాన్సర్ రేడియేషన్ నిపుణులు డాక్టర్ సమీర్ హుస్సేన్**

**సదస్సు ప్రారంభించిన ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ**




**నంద్యాల సిటీ బ్యూరో జులై 19 ( నంది పత్రిక )** నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో కర్నూలు కామినేని జెమ్ కేర్ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో స్థానిక హోటల్ సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు నిరంతర వైద్య విద్యా సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. కర్నూలు కామినేని జెమ్ కేర్ ఆసుపత్రి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కొల్లా మోహన్ రెడ్డి, క్యాన్సర్ రేడియేషన్ నిపుణులు డాక్టర్ సమీర్ హుస్సేన్ ముఖ్య వక్తలుగా పాల్గొని మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు. డాక్టర్ కొల్లా మోహన్ రెడ్డి రొమ్ము క్యాన్సర్ శస్త్ర చికిత్సలో నూతన విధానాలపై, వైద్యులకు అవగాహన కల్పించారు.

డాక్టర్ సమీర్ హుస్సేన్ "రొమ్ము క్యాన్సర్ చికిత్స లో రేడియేషన్ పాత్ర" అంశంపై ప్రసంగించారు

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు ప్రాక్టీస్ చేసినంత కాలం తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకుంటూ ఉండాలని, తద్వారా నూతన వైద్య విధానాలు, ఆధునిక పరికరాలపై అవగాహన కలిగి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఈ లక్ష్యం కోసమే వైద్యుల కోసం నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, కర్నూలు కామినేని జెమ్ కేర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈవో డాక్టర్ చంద్రశేఖర్, ముఖ్య పరిపాలన అధికారి షేక్షావలి, డీజీఎం రంజిత్ కుమార్, మేనేజర్ జకారియా, అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు, పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు





**జాతీయ సాయి పోటీలకు ఎంపికైన మహేంద్ర తేజ(గుంటూరు), స్వర్ణ నిహాల్(తిరుపతి), ఆదిత్య(ఎన్టీఆర్ జిల్లా), దుర్వేశ్(గుంటూరు)**

**బహుమతి ప్రధానం చేసిన ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ జి. రవి కృష్ణ**

**నంద్యాల సిటీ బ్యూరో జులై 19 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో గత రెండు రోజులుగా నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం సాయంత్రం విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్, జోన్ చైర్మన్ సోమేశుల నాగరాజు అతిథులుగా పాల్గొని రాష్ట్రస్థాయి విజేతలకు, వివిధ వయసు కేటగిరీలలో స్థానాలు సంపాదించిన క్రీడాకారులకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ క్రీడలలో పాల్గొన్నప్పుడు విజయం సాధించాలనే పట్టుదలతో ఆడాలని, విజేతలుగా నిలిచిన వారు తిరిగి గెలవాలనే ఆకాంక్షతో,విజయం సాధించని వారు భవిష్యత్తులో విజయం సాధించడానికి క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి ,రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్, మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు, చీఫ్ ఆర్బిటర్ వెంకట కుమార్, జిల్లా సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కర్నూలు జిల్లా చెస్ సంఘం కార్యదర్శి కామిశెట్టి శ్రీనివాస్,ప్రతినిధులు నాగ శ్రీనిష్, ఇమామ్, వ్యాయామ ఉపాధ్యాయులు మాలిక్ భాష, శంకర్, ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల నుండి వచ్చిన 224 మంది క్రీడాకారులు, కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రాష్ట్ర జట్టు క్రీడాకారులు** నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ ఛాంపియన్ షిప్ పోటీలలో వరస స్థానాలు సాధించి విజేతలుగా నిలిచిన గుంటూరు కు చెందిన మేకల మహేంద్ర తేజ, తిరుపతికి చెందిన స్వర్ణ నిహాల్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఆదిత్య, గుంటూరు కు చెందిన దొండపాటి దుర్వేశ్ లు ట్రోఫీలు, నగదు బహుమతులు అందుకోవడమే కాకుండా, జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్రం తరఫున పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.




# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**నంద్యాల బ్యూరో, జులై 19(నంది పత్రిక):–** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో నేడు (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని, అలాగే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి కి నిధులు

**బనగానపల్లె బాలికల హాస్టల్ లో మెటీరియల్ కిట్లు పంపిణీ చేసిన మంత్రి**

**చదువుతోపాటు క్రమశిక్షణ ముఖ్యం.. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



**బనగానపల్లె జులై 19 నందిపత్రిక** కూటమి ప్రభుత్వములో సాంఘిక సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఆదివారము బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో 200 మంది వసతి గృహ విద్యార్థులకు మెటీరియల్ కిట్లను మంత్రి విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వసతి గృహ విద్యార్థినులకు క్రమశిక్షణ అంశంపై బోధ చేశారు. చదువుకునే వయసులో విద్యార్థులకుచదువు తో పాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. అదే సమయంలో మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నో సంవత్సరాల నుంచి హాస్టల్ దగ్గర ఉన్న మురికి నీళ్ల సమస్యను శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం లో వసతి గృహాలకు కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు చేశా మన్నారు.బనగానపల్లె నియోజకవర్గం లో రెండు కోట్ల రూపాయలతో వసతి గృహాలకు సౌకర్యాలు కల్పించడం జరిగిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో చదువుకునే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు. వసతి గృహ బాలికలకు పంపిణీ చేసిన మెటీరియల్ కిడ్స్ లో బెడ్షీట్ లు స్పోర్ట్స్ షూస్, స్వెటర్,టర్కీ టవల్,నైట్ డ్రస్సులు ఉన్నాయి.

# నీట్ లో ర్యాంకు సాధించిన యశస్విని



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 19:** నీట్ పరీక్షలలో వెలువడిన ఫలితాలలో ర్యాంకు సాధించి పలువురి చేత ప్రశంసలు అనుకుంటూ ఉంది బండి ఆత్మకూరుకు చెందిన సానా యశస్విని. 2021 జూన్ 21న యశస్విని నాగార్జున యూనివర్సిటీలో నీట్ పరీక్షలను రాసింది. మూడు రోజుల క్రితమే నీట్ పరీక్షలకు సంబంధించి ఫలితాలు వెలువడ్డాయి. ఆలిండియాలో 23,336 ర్యాంకు సాధించగా, ఓ బిసి కేటగిరిలో 11,163 ర్యాంకు సాధించింది. 720 మార్కులకు గాను 570 మార్కులను సాధించింది. గుంటూరులోని శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 978 మార్కులను సాధించింది. తమ బిడ్డ ర్యాంకును సాధించడం పట్ల తల్లిదండ్రులు సానా రవి, రాధికలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ కావాలన్న లక్ష్యంతోనే నీట్ పరీక్షలు రాసి ర్యాంకును సాధించడం జరిగిందని యశస్విని పేర్కొంది. ఆగస్టు నెలలో సీట్లకు సంబంధించి కౌన్సిలింగ్ జరిగే అవకాశం ఉందని తెలిపింది. నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ ( నీట్ ) ఎంబిబిఎస్ ఆయుష్ వంటి వైద్య కోర్సులలో ప్రవేశం పొందడానికి వీలుగా ప్రతి ఏటా పరీక్షలను నిర్వహిస్తూ ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు మెడికల్ కాలేజీలలో నీట్ ద్వారా వెలువడిన ఫలితాల ద్వారానే సీట్లు కేటాయిస్తారు.

# "1100 కాల్ సెంటర్" సేవలు వినియోగించుకోండి..!

**డీఆర్వో మల్లికార్జునుడు**

**కడప, జులై 19 :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన "1100 కాల్ సెంటర్" సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో మల్లికార్జునుడు కోరారు.ఈ నెల 20వ తేదీన సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో 08562-244437 ల్యాండ్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. గతంలో ఇచ్చిన అర్జీల వివరాలు తెలుసుకోవడానికి 1100కు కాల్ చేయవచ్చని, అలాగే పీజీఆర్ఎస్‌కు వచ్చే వారు పాత అర్జీ రసీదు ఉంటే.. వెంట తీసుకురావాలని డీఆర్వో సూచించారు...

# ఆలయ నిర్మాణానికి 2 లక్షలు ఆర్థిక సహాయం



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని ముసలిమడుగు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయంకు వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి రూ.2లక్షలు ఆర్థిక సహాయం' అందించాడాని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్రెడ్డి, జెడ్పీటీసీ సోమల సుధాకర్రెడ్డిలు తెలిపారు. ఆదివారం ఆ నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఇందుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వైఎస్సార్సీపీ మాజీ మండల ఉపాధ్యక్షుడు మహబూబ్ బాషా ఆలయ నిర్మాణానికి తన వంతుగా రూ. 20వేలు సహాయం అందించారు. ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు వచ్చి భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రైతు విభాగం సంయుక్త కార్యదర్శి గౌరు జనార్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచు నాగన్న, మాజీ కో-ఆప్టేడ్ మెంబర్ మూసా కలిముల్లా. మాజీ ఎంపీటీసీ నూర్ మూర్తుజ, వైఎస్సార్సీపీ నాయకులు బాబురెడ్డి, వేల్పుల దాసు, రాజు, వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు అంకిరెడ్డి, లింగస్వామి, శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

# పాలనా మార్పు కోసం దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 15 వరకు జరిగే పాదయాత్ర ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ,సిపిఐ




**కర్నూలు సిటీ నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర కౌన్సిల్ సమావేశం ఆదివారం పార్టీ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు జరిగినది ఈ సమావేశానికి అధ్యక్షులుగా నగర పార్టీ సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కే జగన్నాథం నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి పాల్గొని సమావేశం ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో దొంగలు పడ్డారని చివరికి దేవాలయాల సొమ్ములు కూడా వదలడం లేదని దేశంలో పాలనా మార్పు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఆగస్టు 6వ తారీకు నుండి 15 తారీకు వరకు వివిధ నగరాలలోని వివిధ వార్డుల్లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పాదయాత్ర ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తవుతున్నది ఇప్పటిదాకా ఎన్నికల ముందు నరేంద్ర మోడీ చెప్పిన వాగ్దానాలు ఏ ఒక్కటి నెరవేర్చకపోగా దేశంలోని సంపాదన అంతా కూడా బడ కార్పొరేట్ వ్యక్తులకు దోసి పెడుతున్నాడని దేశం ఆర్థికంగా సంక్షోభంలో ఉందని చెబుతూ పొదుపు మంత్రాన్ని జపించిన మోడీ విదేశాలకు తిరిగే ప్రయాణ ఖర్చులు మాత్రం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ విదేశీ ప్రయాణం చేస్తున్నాడు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు ఇప్పటిదాకా ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి బ్లాక్ మనీ వెనక్కి తెస్తామని హామీ ఇచ్చారు ఇప్పటిదాకా ఎంత తీసుకువచ్చారో ప్రజలకు తెలియజేయాలి దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించలేని కేంద్ర ప్రభుత్వం పేదోడికి ఎక్కడ మేలు చేసిందో చెప్పాలి అని వారన్నారు కావున నరేంద్ర మోడీ వైఫల్యాలను ఎండగడుతూ దేశవ్యాప్తంగా ఆగస్టు ఆరో తారీకు నుండి 15వ తారీఖు దాకా నగరాలలో పాదయాత్రను నిర్వహిస్తూ నిర్వహించి సెప్టెంబర్ ఒకటో తారీకు చలో పార్లమెంటు కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాసులు నగర సహాయ కార్యదర్శి సి మహేష్ కార్యవర్గ సభ్యులు అన్వర్ భద్రకుమార్ ఈశ్వర్ కిట్టు వెంకటేష్ కుమార్ నల్లన్న అశోకు బిసన్న మరియు పార్టీ శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శిలు ప్రయాసంగాల బాధ్యులు మహిళలు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకోబోతున్న ఎంబీఏ విద్యార్ధిని ప్రాణాలతో కాపాడిన నాలుగో పట్టణ పోలీసులు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ కాలనీ కి చెందిన ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థి సుదర్శనమ్మ,, వయస్సు 24 అనే అమ్మాయి నిన్న శనివారం మధ్యాహ్నం 1:30 గంటలకు ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తున్నారని,, పెళ్లి చేసుకోవడం తనకు ఇష్టం లేక ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో గొడవపడి తాను ఆత్మహత్య చేసుకోవాలని ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది.కంగారుపడిన ఈ అమ్మాయి తాత బూరుగుల సత్యరాజు వయసు 60 సంవత్సరాలు అనే పెద్దాయన కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ను ఆశ్రయించి తన మనవరాలు కనబడడం లేదని స్థానిక సీఐ విక్రమ సింహ కి తెలిపారు.వెంటనే స్పందించిన సీఐ విక్రమ సింహ సంబంధిత సెక్టార్ ఎస్సై శరత్ కుమార్ రెడ్డి తో మరియు సిబ్బందితో కలిసి ఈ అమ్మాయి టవర్ లోకేషన్ ఆధారంగా ఈరోజు పంచలింగాల జాతీయ రహదారి 44 తుంగభద్ర నది బ్రిడ్జి కింద నది తీరాన ఉన్న గంగమ్మ గుడి మెట్లపై ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేస్తుండగా హుటాహుటిన సిఐ విక్రమ సింహ ఎస్సై మరియు వారి సిబ్బందితో కలిసి ఆ అమ్మాయిని అదుపులోకి తీసుకొని ఆత్మహత్య చేసుకోవడం తప్పు అని పోలీస్ స్టేషన్ కి పిలుచుకొని వచ్చి కౌన్సిలింగ్ నిర్వహించి వారి తాతకు అప్పగించారు..,,

తన మనవరాల్ని ప్రాణాలతో కాపాడిన పోలీస్ అధికారులకు సత్య రాజు కృతజ్ఞతలు తెలిపారు.

**అమ్మాయి వివరాలు::** అమ్మాయి తల్లి విజయ కుమారి తండ్రి నాగ శంకర్ పిడి స్వగ్రామం చిన్న మల్కాపురం గ్రామము డోన్ మండలం నంద్యాల జిల్లా.. తన బాల్యంలోనే తండ్రి నాగశంకర్ చనిపోవడంతో తల్లి విజయ కుమారి తో పాటు తాను కర్నూల్ లో తాతయ్య వాళ్ళ వద్ద పెరిగి, ఎంబీఏ వరకు చదువు పూర్తి చేసుకున్నది.. ఇంట్లో కుటుంబ సభ్యులు పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేస్తున్న ప్రతిసారి తనకు ఉద్యోగం వచ్చిన తర్వాత చేసుకుంటానని చెబుతూ వచ్చేది..రెండు రోజుల క్రితం పెళ్లిచూపులు చూడడానికి వస్తున్నారని తాను ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేసినది.

# మహానాడు ఆధ్వర్యంలో "మాలల చైతన్య యాత్ర"

## బిమఠం మండలం"గొడ్లవీడు గ్రామం"నుండి ప్రారంభం



**బి మఠం జూలై 19 (నంది పత్రిక):**కడప జిల్లాలోని మాలలను చైతన్యవంతులను చేయాలి, గ్రామ స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలన్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ గారి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు జక్కుల కిరణ్ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల లో మాలల చైతన్య యాత్ర చేయాలని, ప్రతి వారం ఒక మాలపల్లె ను సందర్శించాలని సంకల్పించారు.ఈ కార్యక్రమం లో భాగంగా శనివారం రాత్రి కడప జిల్లా, మైదుకూరు నియోజకవర్గం, బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని గొడ్లవీడు గ్రామాన్ని సందర్శించి, నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది.బి.మఠం మండల అధ్యక్షులుగా ఉప్పులూరు బాలగురయ్య, గౌరవ సలహాదారుగా అయవారయ్య ను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జక్కుల కిరణ్ మాట్లాడుతూ విద్యతోనే అంటరానితనం , అసమానతలు తొలగిపోయి సమాజంలో గౌరవం లభిస్తుందని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని,జాతిలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. మరియు గ్రామంలోని పలు సమస్యలపై గ్రామస్తులతో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోటపోతుల విజయరాజు, జిల్లా గౌరవ సలహాదారు బండి బాలసుబ్బయ్య, కాశినాయన మండల అధ్యక్షులు మోటపోతుల యోహాను, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు జక్కుల కిషోర్,ప్రధాన కార్యదర్శి చాటకొండు విజయ్ ప్రతాప్ కార్తీక్,కిషోర్,శ్రీనివాస్, మస్తాన్ మరియు గొడ్లవీడు గ్రామం లోని మాలాలందరు పాల్గొన్నారు.

# బ్రహ్మర్శి పత్రిజీ సినిమాను తిలకించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బ్రహ్మర్శి సుభాష్ పత్రిజీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.సుభాష్ పత్రిజీ జీవిత చరిత్ర ఆధారంగా నిర్మించబడ్డ బ్రహ్మశ్రీ పత్రిజీ సినిమాను నగరంలోని వెంకటేష్ థియేటర్ లో మాజీ రాజ్య సభ సభ్యులు టీ.జీ వెంకటేష్ తో కలిసి అయన తిలకించారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ పత్రిజీ ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి ధ్యాన మార్గాన్ని చూపిస్తూ ఉన్నతమైన ఆధ్యాత్మిక గురువుగా ఎదిగారన్నారు... తన జీవితాంతం ధ్యాన జగత్తును నిర్మించడమే లక్ష్యంగా కృషి చేశారన్నారు... సుభాష్ పత్రిజీ గారి జీవిత ప్రయాణం, ఆయన సాధించిన ఆధ్యాత్మిక మార్పులు మరియు ధ్యాన జగత్తును సినిమాలో అద్భుతంగా చూపించారని ఆయన తెలిపారు.

# తల్లికి వందనం పథకం పేరుతో వచ్చే నకిలీ లింకుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.

## తెలియని వ్యక్తులు పంపిన లింకులను క్లిక్ చేయవద్దు నమ్మ వద్దు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు.

## వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరికీ పంచుకోవద్దు :

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం పేరుతో సైబర్ నేరగాళ్లు విద్యార్థుల తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని నకిలీ లింకులు పంపి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పథకానికి సంబంధించిన దరఖాస్తులు, అర్హత వివరాలు, నగదు జమ తదితర అంశాల పేరుతో వాట్సాప్, ఎస్ఎంఎస్ లేదా సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. అటువంటి లింకుల ద్వారా బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ నంబర్, ఓటీపీలు, పాస్‌వర్డ్లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి సైబర్ మోసాలకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం కోసం అధికారిక ప్రభుత్వ వేదికలు, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు కార్యాలయాలను లేదా సంబంధిత అధికారులను మాత్రమే సంప్రదించాలని సూచించారు. కేవలం ప్రభుత్వ అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలన్నారు.తెలియని వ్యక్తులు పంపిన లింకులను నమ్మవద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఏటీఎం వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబర్ క్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ పోర్టల్ లో లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు.

# కోడుమూరు నగరంలో బిజెపి ఓ బి సి మోర్చా కార్యవర్గ సమావేశం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా బిజెపి ఓ బి సి మోర్చా కర్నూలు జిల్లా కార్యవర్గ సమావేశం కోడుమూరు నగరంలో అయ్యప్ప స్వామి దేవాలయంను సందర్శించి కొత్తబస్టాండ్ అంబేద్కర్ విగ్రహమునకు పూలమాల వేసి అక్కడ నుండి సమావేశంనకు ర్యాలీగా భయాలు దేరిన అనంతరం ముఖ్య అతిథిగా ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగోలి గోపి శ్రీనివాస్ పాల్గొన్న కార్యక్రమాన్ని ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మరియు రాఘవేంద్ర వేల్పుల గోపాల్ మురళి నాయుడు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు అలాగే ఓ బి సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్ కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా ఇంచార్జి అశోక్ రాయలసీమ జోనల్ ఇంచార్జి మేకల బంగారయ్య సంస్థ బలోపేతం పార్టీ సిద్ధాంతాల విస్తరణ రాబోయే కార్యాచరణపై విస్తృతంగా గ్రామ గ్రామాన తీసుకెళ్లే దిశగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులకు భారత మాత చిత్రపటం శాలువాతో సత్కరించారు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయశ్రీ రజిత మస్తాన్ బి బెస్త ఈరన్న రాఘవేంద్ర మల్లేష్ నాయుడు వెంకటేష్ మహేష్ తదితర పదాధికారులు, మండల అధ్యక్షులు, మండల పదాధికారులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ టి బి సి కాలేజ్ గ్రౌండ్ నందు అక్రమంగా కల్వరి టెంపుల్ నిర్మాణం తొలగించాలి ::క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్‌బిజేపీసీ




**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆదివారం క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ జేఏసీ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ దగ్గర నిరసన తెలపడం జరిగింది. ప్రభువు కృపవలన, భారతదేశాన్ని ప్రేమించి విదేశీ మిషనరీలు క్రైస్తవ సమాజ అభివృద్ధి కొరకు మరియు క్రైస్తవ కార్యక్రమాల నిర్వహణ కొరకు అంకితం చేసిన కర్నూలులోని యస్ టి బీ సీ కాలేజీ గ్రౌండ్ నందు కల్వరి టెంపుల్ దైవజనులు. సతీష్ కుమారు నేతృత్వంలో అక్కడ పక్కా నిర్మాణాలు మొదలు పెట్టారు.ఈ నేపథ్యంలో, అక్కడ జరుగుతున్న నిర్మాణాలను వ్యతిరేకిస్తూ గత 7 రోజులుగా స్థానిక క్రైస్తవ సంఘాలు, నాయకులు మరియు దేవుని సేవకులు నిరవధిక నిరసన చేస్తున్నా ఎటువంటి చలనం లేకపోవడంతో నిన్న టూటౌన్ సిఐ కి క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ జేఏసీ వారు రెండవసారి కంప్లైంట్ చేయడం జరిగింది. మేము చేస్తున్న విజ్ఞప్తి ఏమనగా పోలీసు అధికారులు నుంచి కోరుకున్నవి ఏమనగా.మొదటిది ఎస్టీబీసీ కాలేజీ గ్రౌండ్ ను అక్రమంగా సాధీనము చేసుకొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న కల్వరి టెంపుల్ సతీష్ కుమార్ పై మరియు అతనికి సహకరించిన ఆర్ఆర్డీ సజీవరాజు మరియు ఇతరులపై క్రిమినల్ కేసు నమోదు చేయుటకు పోలీసులకు తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాము రెండవది కల్వరి టెంపుల్ సతీష్ కుమార్ ఆర్ఆర్డి సజీవ రాజులు ఎస్టీ బీసీ కాలేజీ గ్రౌండ్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి ఉపయోగించినటువంటి నిర్మాణ సాధనాలు ట్రాక్టర్లు జెసిబి మరియు ఇతర వస్తువులు వీటన్నిటిని కూడా సీజ్ చేయవలసిందిగా కోర్టుకు అప్పగించవలసిందిగా కోరుతున్నాము.మూడవది ఎస్టీ బీసీ కాలేజీ గ్రౌండ్ ను సుమారుగా 60 సెంట్లు స్థలాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకుని ఆ గ్రౌండులో నిర్మాణానికి 3క3 సైజులో పెద్దపెద్ద గుంతలు తీసి ఆ గ్రౌండును చెడగొట్టినటువంటి కల్వరి టెంపుల్ సతీష్ కుమార్ కు కోటి రూపాయలు జరిమానా విధించి ఆ జరిమానా తో వాళ్లు చెడగొట్టిన గ్రౌండ్ ను సరి చేయవలసిందిగా మరియు కాలేజీ గ్రౌండ్ కు భద్రత కల్పించవలసిందిగా కోరుతున్నాముకావున ప్రభువు నందు సహోదర సహోదరీ మణులందరూ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ జేఏసీ అండగా నిలిచి మీరందరూ భాగం కావాలని క్రైస్తవ ఆస్తులు రక్షించుకొనడం అనేది ప్రతి క్రైస్తవుని బాధ్యత అని మిమ్మల్ని అందరిని ప్రేమపూర్వకంగా కోరుతున్నాము.

# ఆకాశంలో విక్రమ్ విజయం

**నంది పత్రిక:**విక్రమ్‌బి1 విజయం చారిత్రిక ఘట్టం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన రాకెట్ ఈ ఘనత సాధించడం అద్భుతం.ఏడుఅంతస్తుల ఎత్తిన నిలిచింది.తేలికపాటి శరీరంతో మెరిసింది.నాలుగు అంచెలుగా సాగే దీని ప్రయాణంఅంతరిక్ష వేదికపై కొత్త ప్రస్థానంకలాం పేరిట మూడు ఘన ఇంధన బూస్టర్లు రామన్ ఇంజన్ తో నడిచే ద్రవ ఇంధన శక్తులు3డి ప్రింటింగ్ టెక్నాలజీతో చేసిన యంత్రం త్వరగా నింగికి ఎగరడమే దీని సూత్రంమూడొందల యాభై కిలోల బరువును మోస్తూ భూమికి దగ్గరలోని కక్ష్యలోకి దూసుకుపోతూ వందే మాతరం అని రాసిన కార్డుతో పాటు ఉపగ్రహాలను చేర్చింది.తన దారి వెంట హైదరాబాద్ సర్వ్యాట్

చేసిన అద్భుతం శ్రీహరికోట వేదికగా శనివారం ఆవిష్కృతం
మిషన్ ఆగమన్ అంటూ చరిత్ర రాసి భారత్ ప్రైవేట్ స్పేస్
యుగానికి వేసింది బాటలు
అంతరిక్షంలో ప్రైవేటు రంగం భాగస్వామ్యంపెరగడం నూతన
ఆవిష్కరణలు వేగవంతమై
యువత కలలు నెరవేరేగా
నిర్భయంగా ఆవిష్కరణలు
చేసేలా ఈ విజయం
ప్రోత్సాహిస్తుందని సర్వ్యాట్
విజయం పట్ల భారత పి' ఎంనరేంద్రమోడీఅభినందించారు.హైదరాబాదుకు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన దేశ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ విక్రమ్ బి1 విజయవంతం
కావడం దేశానికి గర్వకారణం
స్వదేశీ ప్రతిభ సాంకేతిక
సామర్థ్యానికి ఇది నిదర్శనం
అంతరిక్ష సాంకేతిక రంగాల్లో
దేశంలోనే తెలంగాణ అగ్రగామిగానిలిచింది.శాస్త్రవేత్తలకు ఇంజనీర్లకు సిబ్బందికి అభినందనలు(విక్రమ్ త్రిభువన విజయం పట్ల అభినందనలు వ్యక్తం చేస్తూశనివారం ప్రయోగించిన రాకెట్ తో మూడో దేశంగా ఘనత సాధించిన భారత్ స్పందిస్తూ రాసిన కవిత)నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం హైదరాబాద్.

# శ్రీశైల దేవస్థానంలో ప్రముఖులకు ఆహ్వానం



**శ్రీశైలం జూలై 19(నంది పత్రిక)** శ్రీశైలక్షేత్రాన్ని సందర్శించాలని కోరుతూ పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లుగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా పలువురు కేంద్రమంత్రులను, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులను క్షేత్రానికి విచ్చేసి శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవాలని కోరుతూ ధర్మకర్తల మండలి తరుపున ఆహ్వానిస్తున్నట్లుగా పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రంలోని పలువురు శాసనసభ్యులను, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పారిశ్రామికవేత్తలను, ప్రముఖులను, సంఘసేవకులను ఆహ్వానించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా దాతలను ఆహ్వానించుటలో భాగంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులను కూడా క్షేత్రాన్ని సందర్శించాలని కోరనున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా క్షేత్రాభివృద్ధికి ఇతోధికంగా దాతల సహకారాన్ని కూడా పొందడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ క్షేత్రాన్ని దర్శించే సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు భక్తులకు మౌలికసదుపాయాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోందన్నారు. ఇప్పటికే భక్తులరద్దీ రోజు రోజుకు పెరుగుతోందన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక మహారాష్ట్రాలతో పాటు పలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా క్షేత్రాన్ని అధికసంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారన్నారు. కాగా శ్రీశైలక్షేత్రం ఎంతో మహిమాన్వితమైనదన్నారు. మరెక్కడాలేని విధంగా జ్యోతిర్లింగం మరియు శక్తిపీఠం ఒకే ఆలయ ప్రాంగణములో వెలసివుండడం ఈ క్షేత్రం యొక్క విశేషమని అన్నారు. అంతేకాకుండా శ్రీశైలం అనాదిక్షేత్రంగా కూడా ప్రసిద్ధమైందని కూడా పేర్కొన్నారు. అందుకే క్షేత్రాన్ని మరింత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందకు పలు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నానరు.

# అఖిలభారత షాహిద్ టిప్పు సుల్తాన్ మానవత రక్తదాన సంఘం,ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నంది ప్రతినిధి కడప** వైయస్సార్ కడప జిల్లా– ఖాజీపేట మండలంలో 19/07/2026 వ తేదీన అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ మానవత రక్తదాన సంఘం అధ్యక్షుడు, ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంస్థ సభ్యులు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ఖాజీపేట బస్టాండులో జెడ్ పి హై స్కూల్లో మొట్ట మొదటి సారిగా మన సంస్థ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ప్రేమతో ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం ఇచ్చినందుకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. అలాగే రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించినారు. రక్తదాన కార్యక్రమానికి సహాయం చేసినందుకు రిమ్స్ వైద్యులకు, వైద్య సిబ్బందికి అభినందనలు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట ఫ్రెండ్ సేవా సంస్థ సభ్యులు ఎ. సమీవుల్లా,జమాల్ బాషా, షోలు,సగీర్ అహ్మద్,సల్మాన్, ముహమ్మద్ హుస్సేన్. ఏ కరిముల్లా, మదీనా భాష, ఆన్సర్ అహ్మద్,వి ఇస్మాయిల్, గుణ్ణంపాటి వెంకటరమణ, డి లక్ష్మిరెడ్డి,డి.జిలాని భాష, ఎఫ్ ఐ బి డి ఓ నేషనల్ మెంబర్ షేక్ న్యామతుల్లా,ఖాజీపేట మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి ,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హంద్రీనీవా ప్రాజెక్ట్ పరిరక్షణకు పోరుబాట







**చోళసముద్రం వద్ద హంద్రీనీవా కాలువ పరిశీలన**

**లైనింగ్ పనుల్లో భారీ ఎత్తున అవినీతి జరిగిందన్న నేతలు**

**హంద్రీనీవా సామర్థ్యాన్ని 11,500 క్యూసెక్కులకు పెంచాలి**

**అనంతపురం బ్యూరో చీఫ్, జూలై 19 నంది పత్రిక** హంద్రీనీవా ప్రాజెక్టు పరిరక్షణ కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టింది. గ్రేటర్ రాయలసీమ సాగునీటి హక్కుల కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్న పార్టీ నిర్ణయం మేరకు ఆదివారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం చోళసముద్రం సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువను వైసీపీ నేతలు పరిశీలించారు. రెండు కిలోమీటర్ల మేర రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ అనంతపురం జిల్లా కో ఆర్డినేటర్ నార్పల సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపీ రంగయ్య, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు పాదయాత్రగా వెళ్లి కాలువ లైనింగ్ పనులు పరిశీలించారు.

**అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :** వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి వల్లే హంద్రీనీవా ప్రాజెక్టు సాధ్యమైంది. రాయలసీమ లోని కరువు ప్రాంతాలకు కృష్ణా జలాలు తరలించాలన్న ఉద్దేశంతో వైఎస్సార్ హంద్రీనీవా పనులు శరవేగంగా చేపట్టారు. హంద్రీనీవా ప్రాజెక్టును 40 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు కుదించిన దుర్మార్గుడు చంద్రబాబు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు పెంచేందుకు చర్యలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టెండర్లు రద్దు చేసి మళ్లీ 3850 క్యూసెక్కులకే హంద్రీనీవాను పరిమితం చేశారు. ఇది దుర్మార్గం. రెండేళ్లలో మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. నిజంగా పనులు సక్రమంగా జరిగుంటే అనంతపురం జిల్లాకు 80 టీఎంసీల నీరు వచ్చేది. ఆ మేరకు నీళ్లు ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలి.వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక హంద్రీనీవాను 11500 క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరిస్తాం.

**కాటసాని రాంభూపాల్ రెడ్డి కామెంట్స్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ద్రోహి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారీ సీమకు అన్యాయమే జరుగుతోంది

వైఎస్సార్ పోతిరెడ్డిపాడును 88 వేల క్యూసెక్కుల స్థాయికి పెంచితే చంద్రబాబు అడ్డుపడ్డారు.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 80 శాతం పూర్తి చేశారు.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఎన్జీటీకి వెళ్లి అడ్డుపడిన దుర్మార్గుడు చంద్రబాబు

చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఆపేయించానని స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటిదాకా ఎందుకు ఖండించలేదు?రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం పోరాటం ఉధృతం చేస్తాం

**ఎస్వీ మోహన్ రెడ్డి కామెంట్స్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ కు తీవ్ర అన్యాయం చేశారు ఓటుకు నోటు కేసుకు భయపడి రాజధాని హైదరాబాద్‌ను వదిలేశారు తెలంగాణ అక్రమ ప్రాజెక్టులపై చంద్రబాబు నోరు మెదపడం లేదు రాయలసీమకు ఇన్సూరెన్స్ లాంటిదే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబితే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను చంద్రబాబు ఎందుకు నిలిపేశారు?హంద్రీనీవా ప్రాజెక్టు పనులను నాసిరకం చేసి వందల కోట్ల అవినీతికి పాల్పడ్డారు దోచుకోవడం.. దాచుకోవడమే చంద్రబాబు సిద్ధాంతమా?

**శైలజానాథ్ కామెంట్స్ :**హంద్రీనీవా ప్రాజెక్టు లైనింగ్ పనుల్లో వందల కోట్ల రూపాయల దోపిడీ జరిగింది. ఈ అవినీతి పై సమగ్ర విచారణ జరపాలి హంద్రీనీవా ప్రాజెక్టు కాలువల విస్తరణ, లైనింగ్ పనులు జరిగి ఉంటే సమృద్ధిగా కృష్ణా జలాలు ఎందుకు రావు,

**విశ్వేశ్వరరెడ్డి కామెంట్స్ :** కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టు చేపట్టారు

హంద్రీనీవా నిర్వీర్యం చేసేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది 3 వేల కోట్ల తో చేపట్టిన హంద్రీనీవా లైనింగ్ పనులు నాసిరకంగా జరిగాయి హంద్రీనీవా కాలువల విస్తరణ పనులు తూతూమంత్రంగా సాగాయి. హంద్రీనీవా అడ్డుపెట్టుకుని టీడీపీ కూటమి నేతలు భారీ దోపిడీ చేశారు టీడీపీ ప్రభుత్వం నిజంగా పనులు చేసుంటే హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీరెందుకు రాలేదు?

**నార్పల సత్యనారాయణరెడ్డి కామెంట్స్ :** జిల్లాకు గతంలో తుంగభద్ర జలాలు కీలకంగా ఉండేది. వైఎస్ఆర్ సీఎం అయ్యాక హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు వచ్చాయి. గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తుంది. రానున్న రోజుల్లో రాయలసీమ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమిస్తాం.









# కోట్ల విలువైన భూమి కాజేయాలన్న కుట్ర భగ్నం భూకబ్జా ముఠా గుట్టురట్టు చేసిన శ్రీకాకుళం రూరల్ పోలీసులు, 8 మంది అరెస్టు.



**రూ.34 కోట్ల విలువైన భూమి కబ్జా యత్నం విఫలం నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు, వారసత్వ ధ్రువీకరణ పత్రాలతో మోసానికి యత్నించిన ముఠా బండారం బయటపెట్టిన పోలీసులు.**

**మిగిలిన నిందితులను చట్ట ప్రకారం అరెస్టు చేస్తాం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి,**

**భూములు కొనుగోలు చేసే ముందు భూ రికార్డులు, యాజమాన్య పత్రాలు, వారసత్వ ధ్రువీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలను సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలి జిల్లా ఎస్పీ**



**శ్రీకాకుళం, బ్యూరో చీఫ్ జూలై 19 నంది పత్రిక** శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు రూ.3 నుంచి రూ.4 కోట్ల విలువైన ఖాళీ స్థలాన్ని నకిలీ పత్రాలు, తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలు, నకిలీ వారసత్వ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు కుట్ర పన్నిన భూకబ్జా ముఠా గుట్టును శ్రీకాకుళం రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచినట్లు జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ముద్దాయిల వివరాలు. ఏ 1 అడబాల రజని,ఏ2 తెలుగు సతీష్ కుమార్, ఏ3 సలిపిల్లి లక్ష్మణరావు,ఏ4 త్రినాథ్ ఏ5 తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ ఏ నాని,ఏ6 తమ్మినేని సీతారాం (మాజీ స్పీకర్)ఏ7 తమ్మినేని వాణి ఏ8 ముదాడ్ల ఉపేంద్ర కుమార్,ఏ9 జెగురిపాటి ఉపేంద్ర రావు,ఏ10 మామిడి గోపాలకృష్ణ,ఏ11 సాంబాన సాంబశివరావు ఏ12 కూన పెద్దిరాజు, ఏ13 బొడ్డేపల్లి అరుణ (ప్రస్తుత సబ్ రిజిస్ట్రార్, హిరమండలం).

ఈ కేసులో మొత్తం 13 మంది నిందితుల ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపారు.

అరెస్టు చేసిన నిందితులు:

1 అడబాల ఏ అండవరపు రజని

2 తెలుగు సతీష్ కుమార్

3 సాలిపిల్లి లక్ష్మణరావు

8 ముదాడ్ల ఉపేంద్ర కుమార్

9 జెగురిపాటి ఉపేంద్రరావు

10 మామిడి గోపాలకృష్ణ

11 సాంబాన సాంబశివరావు

12 కూన పెద్దిరాజు (డాక్యుమెంట్ రైటర్).

ఇతర నిందితులు: ఏ4, ఏ5, ఏ6, ఏ7, ఏ13 పై దర్యాప్తు కొనసాగుతోందని, మిగిలిన నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు.కేసు వివరాలు: 1988, 1992 సంవత్సరాల్లో చాపురం గ్రామ పంచాయతీ, బలగ పరిధిలోని సర్వే నంబర్ 35/13లో ఉన్న (84,85,86) ప్లాట్లను ఫిర్యాదుదారుడి తండ్రి తండ్రీకట్ట కనక లింగేశ్వరరావు చట్టబద్ధంగా కొనుగోలు చేశారు. ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో నివసిస్తున్న కారణంగా స్థలం చాలా కాలంగా ఖాళీగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు ముందస్తు పథకం ప్రకారం దానిని కబ్జా చేసేందుకు కుట్ర పన్నారు.ఆ కుట్రలో భాగంగా అసలు యజమాని జీవించి ఉన్నప్పటికీ మరణించినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి, దాని ఆధారంగా నకిలీ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం తయారు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలను రూపొందించి కోట్ల రూపాయల విలువైన భూమిపై యాజమాన్య హక్కు చెలాయించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. స్థలానికి ప్రహరీ నిర్మించే ప్రయత్నాన్ని అసలు యజమాని కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో వారు పోలీసులను ఆశ్రయించారు.దర్యాప్తులో నకిలీ పత్రాల తయారీ, తప్పుడు వారసత్వం సృష్టించడం, తప్పుడు రిజిస్ట్రేషన్ తదితర అంశాలు వెలుగులోకి వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణల ప్రకారం,ఏ1 నుండి ఏ4 వరకు ఉన్న నిందితులు ఏ 5,ఏ6, ఏ7 సహకారంతో ఏ12 ద్వారా తప్పుడు పత్రాలను తయారు చేయించారని ఆరోపించబడింది. అనంతరం ఏ1కు ఏ8 నుండి ఏ11 వరకు ఉన్న వ్యక్తులతో పరిచయం ఉన్నట్లు చూపించి, వారి పేర్లతో పత్రాలను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఏ13 పై నిందితులందరికీ సహకరిస్తూ, సంబంధిత ఆస్తికి తప్పుడు రిజిస్ట్రేషన్ జరిగేలా సహకరించినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. నేర కుట్ర దర్యాప్తులో ఏ5 తమ్మినేని వెంకట శ్రీరాములు చిరంజీవి నాగ ఏ నాని, ఏ6 తమ్మినేని సీతారాం (మాజీ స్పీకర్), ఏ7 తమ్మినేని వాణిలు ఇతర నిందితులతో కుమ్మక్కై, దురుద్దేశపూర్వకంగా తప్పుడు, నకిలీ పత్రాలను సృష్టించి సుమారు రూ.3 కోట్ల విలువైన ఖాళీ స్థలాలను అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు.స్వాధీనం చేసుకున్న వస్తువులు:నకిలీ రబ్బరు స్టాంపులు మొబైల్ ఫోన్లు. జిల్లా ఎస్పీ ప్రజలకు సూచన: భూములు కొనుగోలు చేసే ముందు భూ రికార్డులు, యాజమాన్య పత్రాలు, వారసత్వ ధ్రువీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలను సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. రూ.5 లక్షలకు మించిన భూ లావాదేవీలను పాన్ కార్డు వివరాలతోనే నిర్వహించాలని తెలిపారు. నకిలీ పత్రాల సృష్టి, ప్రభుత్వ రికార్డుల తారుమారు, భూ కబ్జా వంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రతిభకు ప్రశంస:** ఈ కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ సి హెచ్ వివేకానంద పర్యవేక్షణలో శ్రీకాకుళం రూరల్ సీఐ పైడపు నాయుడు, ఎస్ఐ సురేష్, ఆమదాలవలస ఎస్ఐ బాలరాజు, శ్రీకాకుళం వన్‌టౌన్ ఎస్ఐ హరికృష్ణతో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ప్రత్యేకంగా అభినందించారు.

## యాదావిధిగా నేడు (జూలై 20న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్, జూలై 19, నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జూలై 20వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్రదించవచ్చని సూచించారు. క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇస్తే, తదుపరి సంబంధిత అధికారి మిమ్మల్ని సంప్రదిస్తారని అన్నారు. నడవలేని వారు, మంచానికే పరిమితమైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకురావద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. .

## శాంసంగ్ కీలక నిర్ణయం.. అమెరికాలో ఉద్యోగాల కోత

ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికాలో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. న్యూజెర్సీలోని తన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికా (ఎస్ఈఏ) ప్రధాన కార్యాలయాన్ని టెక్సాస్‌కు తరలించడంతో పాటు, పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతను ప్రకటించింది. ఈ మార్పుల వల్ల వందలాది మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది.ప్రధాన కార్యాలయాన్ని న్యూజెర్సీలోని ఎంగిల్‌వుడ్ క్లిఫ్స్ నుంచి టెక్సాస్‌లోని ప్లానోకు తరలించే ప్రక్రియలో భాగంగా 739 ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని శాంసంగ్ ధృవీకరించింది. వీరిలో ఎక్కువ మందికి టెక్సాస్‌కు మారేందుకు అవకాశం కల్పించగా, ఆసక్తి చూపని వారిని విధుల నుంచి తొలగించారు. దీనికి అదనంగా, టెక్సాస్‌లోని ప్లానో కార్యాలయంలో మొబైల్ విభాగంతో సహా సుమారు 100 మంది ఉద్యోగులను కూడా తొలగించినట్లు కంపెనీ అంతర్గత పత్రాల ద్వారా వెల్లడైంది. జూన్ 30న సంస్థ వ్యాప్తంగా ఉద్యోగాల కోత ఉంటుందని ఉద్యోగులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. గత కొన్ని వారాలుగా 30 మందికి పైగా సీనియర్ సేల్స్, మార్కెటింగ్ సిబ్బంది తాము కంపెనీని వీడుతున్నట్లు లింక్డ్ఇన్‌లో పోస్టులు పెట్టారు. ఈ మార్పులపై శాంసంగ్ స్పందిస్తూ, "వివిధ బృందాలను ఒకేచోటికి తీసుకురావడం ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు, మెరుగైన సహకార వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, ఏఐ ఎకోసిస్టమ్‌లో భాగం కావాలనే లక్ష్యంతోనే టెక్సాస్‌కు మారుతున్నాం," అని వివరించింది. ఇది ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ కాదని, కేవలం అమెరికాలోని కార్యకలాపాలను ప్రస్తుత వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్చడమేనని స్పష్టం చేసింది.ఈ నిర్ణయం వెనుక శాంసంగ్ వివిధ విభాగాల్లోని పనితీరులో ఉన్న వ్యత్యాసమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఒకవైపు ఏఐ ఆధారిత డిమాండ్‌తో సెమీకండక్టర్ (చిప్) వ్యాపారం అద్భుతమైన లాభాలతో దూసుకుపోతుండగా, మరోవైపు యాపిల్, చైనా కంపెనీల నుంచి తీవ్రమైన పోటీ కారణంగా మొబైల్ విభాగం చరిత్రలో తొలిసారిగా నష్టాలను నమోదు చేయవచ్చని అంచనా వేస్తున్నారు.

ఏఐ బూమ్ వల్ల చిప్‌ల ధరలు పెరగడం కూడా టీవీలు, గృహోపకరణాల వంటి కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ విభాగం లాభాలపై ఒత్తిడి పెంచుతోంది. 2026 చివరి నాటికి ప్రధాన కార్యాలయ తరలింపు ప్రక్రియ పూర్తికానుంది. టెక్సాస్‌లో శాంసంగ్‌కు ఇప్పటికే చిప్ ఫ్యాక్టరీలు, మొబైల్ హబ్ ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్, టెస్లా వంటి ఇతర టెక్ కంపెనీలు కూడా తమ కార్యకలాపాలను టెక్సాస్‌కు తరలించడం లేదా ఏఐ వైపు దృష్టి సారించడం వంటి ట్రెండ్‌కు అనుగుణంగానే శాంసంగ్ ఈ చర్యలు తీసుకుంది.

## నరసింహారావుపాలెం ఆశ్రమ రహదారిని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

### గ్రామస్థుల వినతి మేరకు సమస్యను ప్రత్యక్షంగా పరిశీలన..



**విజయవాడ బ్యూరో చీఫ్ జులై 19 నంది పత్రిక** వీరులపాడు మండల పర్యటనలో భాగంగా ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ తంగిరాల సౌమ్య నరసింహారావుపాలెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆశ్రమానికి వెళ్లే రహదారి ఇబ్బందికరంగా ఉండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు, గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్థుల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి సంబంధిత రహదారిని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని, ఆశ్రమానికి వెళ్లే మార్గాన్ని మెరుగుపరిచే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో నూతన రహదారి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మరియు స్థానికులు పెద్దఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఎంపీటీసీ వాళ్ళ వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు







### రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**విజయవాడ బ్యూరో చీఫ్ జూలై 19 నంది పత్రిక** సీనియర్ మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు వాళ్ళ వెంకటరెడ్డి అకాల మరణం తీరని లోటని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. వరరామచంద్ర పురం మండలం జీడిగుప్ప లో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో వాళ్ళ వెంకటరెడ్డి (49) భౌతిక కాయంపై పూలమాలలు, పార్టీ జెండా ఉంచి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటరెడ్డి పార్టీ పట్ల మంచి క్రమశిక్షణ కలిగిన మంచి వ్యక్తి అన్నారు. ఆయన గతంలో కూడా గా పనిచేసి ప్రస్తుతం కూడా ఎంపీటీసీ గా సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన పార్టీ కి చేసిన సేవలు మరువ లేనివన్నారు. ఆయన మరణం కుటుంబానికి, పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులైన భార్య వెంకట లక్ష్మి, కుమారుడు దుర్గా ప్రసాద్, కుమార్తె సీతామహాలక్ష్మి లను ఓదార్చారు. వారు శోకాన్ని చూసిన ఆమె కంటతడి పెట్టుకున్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, వాళ్ళ రంగారెడ్డి , ముత్యాల రామారావు, ఆచంట శ్రీను, బొర్రా నరసింహారావు, బీరక ప్రకాష్ రావు, ఆకోజు భాగ్యలక్ష్మి, వద్దాణపు భాగ్యలక్ష్మి ఎంపీటీసీ, జంగాల మల్లికార్జునరావు,

సవలం రాజేంద్రప్రసాద్, ముత్యాల చంద్రశేఖర్, గొంది చంద్రయ్య, బురక కన్నా రావు, మామిడి రాజు, పులి సాహెబ్, శ్రీను, రేవు సింహాచలం, భాను, జీవీసత్యనారాయణ, సీరమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న నసనకోట ఎంజెపిలో ఇంటర్మీడియట్ క్లాసులు ప్రారంభం







### ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించనున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంజెపి గురుకుల పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురం బ్యూరో చీఫ్ జూలై 19 నంది పత్రిక** రామగిరి మండలం నసనకోట ఎంజేపి గురుకుల బాలికల పాఠశాలలో ఈనెల 22వ తేదీన ఇంటర్మీడియట్ కళాశాల ప్రారంభం కానుంది. ఇప్పటికే ఇక్కడ ఇంటర్మీడియట్ కు అనుమతిస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడ్మిషన్ల ప్రక్రియ కూడా దాదాపుగా పూర్తయింది. ఈనెల 22వ తేదీ నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంజెపి గురుకుల పాఠశాలను పరిశీలించారు. అక్కడ ప్రతి విభాగాన్ని పరిశీలించి... అక్కడ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈనెల 22వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలో బాలికలకు ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్య అందించాలన్నది ఒక కలగా ఉండేదని ఈనెల 22వ తేదీన అది సాకారం కానుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిలో ఈ పూట వండిన భోజనం, కూరలను, పరిశుభ్రతను పరిశీలించారు , స్టోర్ రూమ్ లో కూరగాయల నాణ్యత, కిరాణా సరుకులు, వాటి కాల పరిమితిని పరిశీలించారు. పిల్లలకు భోజనంలో తాజా ఆకుకూరలు కూరగాయలను మాత్రమే వాడాలని, కాల పరిమితి పూర్తి అయిన కిరణా సరుకులను వాడవద్దని సూచించారు..






## ఈనెల 20వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ ల నిర్వహణ

### 1100 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు, స్థితి తెలుసుకోవచ్చు అధికారిక వెబ్‌సైట్ ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు, అర్జీ స్థితి తెలుసుకోవచ్చు



**ఏలూరు, బ్యూరో చీఫ్ జూలై, 19, నంది పత్రిక :** ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈనెల , 20వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయిలో యధావిధిగా పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఈనెల 20వ తేదీ సోమవారం ఏలూరులో జిల్లా స్థాయి షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొంటున్న దృష్ట్యా జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా రెవిన్యూ అధికారి, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలోలిపిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలులి నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి స్పష్టం చేశారు.( పి జి ఆర్ ఎస్) సేవలను జూలై, 20వ తేదీ సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: ష్ట్రజూం://ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

## రేపు సోమవారం నాడు ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం

**భీమవరం బ్యూరో చీఫ్, జూలై 19, నంది పత్రిక**మార్చి 2026 లో జరిగిన ఎస్ఎస్ సి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించడానికి షైనింగ్ స్టార్స్ అవార్డు ప్రధానం, సన్మాన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందని జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం 20. తేదీ (సోమవారం) ఉదయం 9. 00 గంటలకు భీమవరం ఎస్ ఆర్ నగర్ లోని అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

## లార్డ్స్ లో రోహిత్ శర్మ సెంచరీ... ఇంగ్లండ్ కు దీటుగా బదులిస్తున్న భారత్

క్రికెట్ మక్కాగా భావించే లార్డ్స్ మైదానంలో భారత ఓపెనర్ రోహిత్ శర్మ అద్భుత శతకంతో కదం తొక్కాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో వన్డేలో 388 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు అండగా నిలిచాడు. తన క్లాసిక్ బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ, కేవలం 85 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ శతకంతో భారీ ఛేదనలో భారత్‌ను పటిష్ఠ స్థితిలో నిలబెట్టాడు. వన్డేల్లో రోహిత్ శర్మకు ఇది 34వ శతకం. అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో కేవలం 3 వికెట్ల నష్టానికి 387 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్లు బెన్ డకెట్ (141), జాకబ్ బెథెల్ (91) అద్భుత ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. తొలి వికెట్‌కు 192 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారీ స్కోరుకు బలమైన పునాది వేశారు. చివర్లో జో రూట్ (74 నాటౌట్), కెప్టెన్ జోస్ బట్లర్ (13 బంతుల్లో 41 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో స్కోరును 380 పరుగులు దాటించారు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీయగా, మిగతా వారందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అనంతరం 388 పరుగుల ఛేదనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్‌కు 147 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన గిల్ 84 బంతుల్లో 77 పరుగులు చేసి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీతో కలిసి రోహిత్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు.

తాజా సమాచారం అందేసరికి భారత్ 30.5 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 202 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (102), విరాట్ కోహ్లీ (19) క్రీజులో ఉన్నారు. భారత్ విజయానికి ఇంకా 186 పరుగులు చేయాల్సి ఉండగా, 9 వికెట్లు చేతిలో ఉండటంతో విజయంపై ధీమాతో ఉంది.

## అట్లాంటిక్ మహాసముద్రంలో 'శ్మశానవాటిక'... మనుషులుండరు... గుర్రాలదే రాజ్యం!

కెనడాలోని నోవా స్కోటియాకు ఆగ్నేయంగా 300 కిలోమీటర్ల దూరంలో అట్లాంటిక్ మహాసముద్రంలో ఓ వింతైన ప్రపంచం ఉంది. దాని పేరు సేబుల్ ఐలాండ్. ఇక్కడ మనుషుల జనాభా సున్నా. రోడ్లు లేవు, నివాసాలు లేవు. కానీ, దాదాపు 500 అడవి గుర్రాలు స్వేచ్ఛగా తిరుగుతూ జీవిస్తున్నాయి. ఇది కేవలం ఇసుకతో ఏర్పడిన ఓ సన్నని చంద్రవంక ఆకారపు ద్వీపం. సుమారు 42 కిలోమీటర్ల పొడవు, 1.5 కిలోమీటర్ల కంటే తక్కువ వెడల్పుతో ఉండే ఈ ప్రాంతం నిరంతరం గాలులు, తుపానుల తాకిడికి తన రూపాన్ని మార్చుకుంటూ ఉంటుంది. తరచూ మారే ఇసుక దిబ్బలు, దట్టమైన పొగమంచు, భయంకరమైన వాతావరణం కారణంగా ఈ ప్రాంతంలో 350కి పైగా చారిత్రక నౌకలు మునిగిపోయాయి. అందుకే దీనికి 'గ్రేవ్ యార్డ్ ఆఫ్ ది అట్లాంటిక్' (అట్లాంటిక్ స్మశానవాటిక) అనే పేరుంది. ఇంతటి ప్రమాదకరమైన ప్రదేశంలో వందల ఏళ్లుగా అడవి గుర్రాలు మనుగడ సాగిస్తుండటం ఓ అద్భుతం.

# పాత్రచెప్పేకథలో రచయితజాడలు

నబొకొవ్ నవల 'లొలిత'ను గురించి మాట్లాడటం మర్యాదస్తులకు ఇప్పటికీ నిషిద్ధమే. నలభై యేళ్ళ హంబర్ట్ హంబర్ట్ తన కూతురు వరసయ్యే పన్నెండేళ్ళ పాపను నిర్బంధించి ఆమెను పాడు చేసిన కథ చెప్పిన పుస్తకం కాబట్టి మాత్రమే కాదు, ఆ కథను ఎంతో ఒప్పిదంగా ఆ నేరస్థుడి చేతనే చెప్పించిన పాపానికి కూడా. కథకు సంబంధించిన ఈ రెండు దోషాలను ఉపేక్షించి అందులోని సమ్మోహకమైన వచనాన్ని ప్రేమించి, సాహిత్యపరంగా ఈ రచన ఒక కళాఖండం అని ఒప్పుకున్న పాఠకులు కూడా, నవలను నెరేట్ చేసే ఈ చెడు పాత్రనైనా క్షమించారు కానీ, నవల రాసిన రచయితను మాత్రం ఇప్పటికీ ఒక అశ్లీల రచన చేసాడని నిందిస్తూ నిలదీస్తూనే ఉన్నారు. నిజానికి నవలలో "అశ్లీల వర్ణన" కేవలం రెండు సందర్భాలకు మించి కనపడదు. ఆ రెండు సందర్భాలలోనైనా ఆ ప్రస్తావన కీలకం కాబట్టి. నబొకొవ్ ఆత్మ తన కోటు భుజం మీద వాలిన ఈ ఆరోపణను చిటికెనవేలుతో విదిలిస్తుందేమో, బతికి ఉన్నప్పుడు మాత్రం ఆయన జవాబు ఇది: "విచక్షణ, విజ్ఞత గల పాఠకులు ఎందరో ఈ పుస్తకాన్ని అర్థం చేసుకున్నారు, నా నవల గురించి ఇంతకంటే సమర్థనీయమైన వివరణ ఇవ్వవలసిన అవసరం లేదనుకుంటున్నాను."నవలలోనే భాగమైన జీశీష్ట్రఅ ఖ్చఎ అనే కల్పిత "ఎడిటర్, పబ్లిషర్" ఈ నవలకు "ముందుమాట"లో హంబర్ట్ హంబర్ట్‌ను, "వాడు దారుణమైనవాడు, పరమ నీచుడు, నైతికతకు పట్టిన కుష్టువ్యాధి, వాడు పడుతున్న నరకం కనపడుతూనే ఉన్నా, వాడిని పాపం అనటానికి వీలులేనంత హేయమైన వెధవ. ఎంత నిజాయితీగా వాడు తన పాపిష్టి నేరాలను ఒప్పుకున్నా, అవి క్షమార్హాలు కాలేవు," అంటాడు. ఈ ఎడిటర్‌ను ప్రచ్ఛన్న నబొకొవ్ అనుకుంటే పాఠకుల ఆగ్రహానికి మరికొంత ఉపశమనం. పుస్తకం చదవటానికి ఈ ఉపశమనం అవసరం. ఈ చిన్న 'ముందుమాట' తర్వాత పుస్తకం ఆసాంతం హంబర్ట్ హంబర్ట్ ఉత్తమపురుషలో (ఫస్ట్ పెర్సన్‌లో) నడిపిన కథనమే ఉంటుంది. ఒక నేరస్థుడైన పాత్రకు తన సాహితీ శక్తులన్నీ ధారపోసి, అతని చేతనే కథ చెప్పిస్తూ రచయిత తెర వెనక్కు తప్పుకున్నాడా? నబొకొవ్‌దీ, హంబర్ట్‌దీ ఒకటే స్వరమా? ఈ ప్రశ్నలకు వెళ్ళేముందు, ఈ నవలను సాహిత్యంగా ఎందుకు చూడాలో, నెరేటర్ హంబర్ట్ హంబర్ట్ సాహిత్య జ్ఞానం ఎంతో, అతను తన నేరపు కథను ఒప్పించే విధంగా నిర్వహించేందుకు తన వచనాన్ని ఎలా వాడుకున్నాడో చూద్దాం. ఈ అనైతిక కథను రచయిత ఎందుకు రాసినట్టు? ఇప్పుడు హంబర్ట్‌ను శపించాలా క్షమించాలా? అనే మీమాంసలు బేరీజు వేయటానికి కాదు ఈ నవలను చదవాల్సింది. ఈ నెరేటివ్‌లో సాహిత్యం ఏ స్థాయిది, హంబర్ట్ హంబర్ట్ నెరేటివ్‌కు ఉన్న శక్తి ఎటువంటిది, నెరేటివ్‌లో "ధ్వని"ని ఎలా పట్టుకోవాలి అనేవి చూసేందుకు కాకుండా ఈ పుస్తకాన్ని సమీపిస్తే, నోటికి చిక్కం కట్టుకుని ఉలవల ఫలహారానికి వెళ్ళినట్టే! కథ కన్నా ముందే కథనం రంగంలోకి దిగిన రచన 'హశీశ్రీఱ్ఱు'. నవలలో హంబర్ట్ హంబర్ట్ పాత్ర రెండు మూడు భాషలలో పండితుడు, మనస్తత్వశాస్త్రం చదివినవాడు, పైగా సాహిత్య అధ్యాపకుడు, కథనానికి ఉన్న శక్తి తెలిసినవాడు. ఇశీశ్రీశీతీవం ఝఓవ అని లక్షణమైన పేరు ఉన్న పన్నెండేళ్ళ పిల్లకు 'హశీశ్రీఱ్ఱు' అని నామకరణం చేసి, ఆ పేరునే తన కథకు శీర్షికగా పెట్టిన హంబర్ట్ హంబర్ట్, నవల టైటిల్ దగ్గర నుంచే తన కథనపు వలను పాఠకుల పైకి విసురుతాడు. ' పేరును తను ఎలా పలుకుతాడో, తన నాలుక ఆ మూడక్షరాలను ఎలా పుట్టిస్తుందో వివరిస్తూ, నిదానంగా ఉచ్చరిస్తూ, ఆ శబ్దాక్షరాల రుచి ఎరిగినవాడిలా పలికేటప్పుడు పాఠకులకు ఏమి వినపడుతుంది? అక్షరాలను, వాటి శబ్దాలను, వాటిని తనకు కావలసిన ధ్వనిని పలికించటానికి వాడుకునే కళ గొప్పగా తెలిసినవాడు అని తెలుస్తుంది. 'హశీశ్రీవమ్మ' '', ఇక్కడ అతీవతీఎవత్ఖుశ్రీ ంశీబఱఎ అన్నాడు, పైగా రష్యన్ భాషలోనూ, ఈ లోలిత అనేది ఇశీశ్రీశీతీవం అనే ఆమె పేరుకు స్పానిష్ భాషలోని ఎఱఎఱఅబ్ఱజవ కావటం చేత, ఆ రెండు భాషల్లో 'ట'ను 'త'గా పలుకుతారు కాబట్టి) 'లొలిత', సరిగ్గా ఆమెకు తను పెట్టిన పేరు. "లొలిత నా జీవితానికి వెలుగు, నా కామంలో జ్వాల. నా పాపం, నా ఆత్మ." ఈ విధంగా మొదలవుతుంది హంబర్ట్ హంబర్ట్ కథన ప్రేలాపన. తర్వాత వచ్చే మూడో వాక్యంలోనే 'నింఫెట్' (పిల్ల వగలాడి) అనే పదాన్ని సృష్టించి లొలితకు ఆ ముద్ర వేసేస్తాడు. ఆమె ఒక నిమిషం తన స్త్రబఱఎఱఅస్త్ర శ్రీఅస్త్రష్ట్రీ దీమ్ఫ్‌తీఅఎవ, మరో నిమిషం ఖశ్రీశ్రీబతీఱఅస్త్ర అఎఎజూష్ట్రవ్! ఒక వాక్యంలో పసి వేశ్య, మరొక వాక్యంలో దివ్యబాలిక. తను ఆమె పాలిటి పిశాచం అవుతూనే, ఇంతలో ఆమె కోసం విలపించే తండ్రిని (లొలితను రెండు చేతుల్లో వేసుకుని ఆమెను చూసి జాలి పడుతూ శోకిస్తున్నప్పుడు, కోర్డీలియా శవాన్ని చేతుల్లో మోస్తూ విలపించే కింగ్ లియర్‌ను) ధ్వనిస్తాడు. పన్నెండేళ్ళ ఇశీశ్రీశీతీవం ఝఓవ పట్ల తన అమానవీయ కోరిక, ఆమె నిస్సహాయతల విషాదాన్ని రెండు దివ్యాత్మల ప్రేమ కావ్యంగా గ్రంథస్థం చేసే ప్రయత్నం చేస్తాడు హంబర్ట్ హంబర్ట్.'లొలిత' ఉనికిని ఒక అలౌకిక సాన్నిధ్యంగా భావిస్తున్నా దన్నట్టు ఉంటాయి ఆమెను గురించిన అతని వర్ణనలు. ఆమె భుజాల ఒంపుల వెంబడి జారే వెలుతురు రేఖలను, బంగారపు దారాలతో నేసినట్లున్న ఆమె తలకట్టు మెరుపునూ చూస్తున్నప్పుడు ఆమె తనకు ఒక అలౌకిక ఉనికి వలె తోస్తుంది అని పాఠకులను నమ్మిస్తాడు. ఇంతలోనే ఆమెను భౌతికంగా వాంఛిస్తాడు. ఇక, హంబర్ట్ రచనా ప్రకర్ష విషయానికి వస్తే పూర్వ సాహిత్య సాంప్రదాయ దశలైన మౌఖిక, నాటక పద్ధతులను, తర్వాతి దశలైన నవలరచనా శైలిని, ఒక్కటి వదలకుండా వాడుకున్నాడు. చివరకు తన కథనాన్ని అదొక వాంగ్మూలం అనే ధ్వనితోనూ వినిపిస్తాడు. పూర్వకవుల, కావ్యాల స్మరణా చేస్తాడు. వర్జిల్‌ను, బైబిల్‌ను, డాంటే జాడలను వాడుకుంటూ, ఇంగ్లిష్ కవులు రాబర్ట్ బ్రౌనింగ్, ఎడ్గార్ అలెన్ పో కవిత్వ సామగ్రిని అందుకుంటూ, తన కథనాన్ని రాచమార్గం మీదకు తెస్తాడు. హాస్యం, శోకం, మోహం, భయానకం, బీభత్సం, విషాదం, కరుణ అన్ని రసాలనూ ఆవిష్కరిస్తుంది కథనం. మరి, నబొకొవ్ ఇలా తన సాహిత్యవనరులన్నీ పూర్తిగా హంబర్ట్ హస్తగతం చేసి చూస్తూ ఊరుకున్నాడా చివరివరకూ, "లొలిత కథ నీవు చెప్పు" అని?కథ చెప్పే పాత్ర స్వరానికి ఎంత స్వతంత్రత ఇస్తాడు సర్వసాక్షి రచయిత? ఎంత సార్వభౌమాధికారాన్ని చెలాయించగలడు ఉత్తమ పురుష (ఫస్ట్ పెర్సన్) కథకుడు? 'ూబ్‌ష్ట్రశీతీ ఖబ్‌ష్ట్రశీతీఎ ని కథ నెరేట్ చేసే పాత్ర తప్పించుకోగలదా? రచయిత చేతిలోని కళ్ళాలు కథ నెరేట్ చేసే పాత్రను ఎంత నేర్పుతో పట్టి ఉంచుతాయి? పుస్తకంలో ఈ ప్రశ్నల జవాబులను చూడటమే రచన ప్రయోజనం.అందుకే 'హశీశ్రీఱ్ఱు' అశ్లీల కథ కాదు. కథనానికి ఉన్న శక్తిని తెలియచెప్పే కథనాన్ని కథగా అల్లిన రచన ఇది. ఐన హంబర్ట్ హంబర్ట్ తన కథనాన్ని చాలా విజయ వంతంగా నిర్వహించాడు అనటానికి సాక్ష్యం ఈ కపట నెరేటర్‌పై జాలిపడే వాళ్ళు ఇంకా ఇప్పటికీ ఉండటమే. మరీ ఘోరమైన విషయం కొంతమంది పాఠకులు 'లోలిత'ను హంబర్ట్ లాగే ఆరాధించారు, ఆమె పొందు మోక్షం వంటిది అని కవితలు రాశారు. ఇలాంటి పఠనాలన్నీ పాఠకుల ఓటమికి సాక్ష్యాలే.

**మరి, రచయితగా నబొకొవ్ గెలుపు ఎక్కడెక్కడ ఉంది పుస్తకంలో?** కథనాన్ని నడిపే పగ్గాలను తన హస్తగతం చేసుకున్నాననుకున్న హంబర్ట్ హంబర్ట్ లోకి, వాడికే తెలియకుండా నబొకొవియన్ సెన్సిబిలిటీ దూరినప్పుడల్లా అది నబొకొవ్ గెలుపే.పుణ్యకథలే కాదు, అబద్ధపు చరిత్రే రాద్దామని కూచున్నా రాసేవాడు మొత్తం పాపమే రాయలేడు, తన విస్మరణలో రచనను దాని జోలికి దాన్ని వదులుతాడు, అప్పుడు రచన తనను తాను రాసుకుంటుంది. రాత తాలూకు సత్యమూ, సత్యమూ అదే.రచయిత త్రికరణశుద్ధిగా వ్యక్తిగా తనను త్యజించుకున్నప్పుడు ("జు౯ఱఅష్ఱశీఅ శీట్ ష్త్రవ జూవతీంశీఱఖ్శ్రీఱ్ఎ" ఎ.వా. జుశ్రీఱశ్), అసలు రచన మొదలవుతుంది."రచన ఒక నిర్మలీకరణక్రియ" నవోయ షిగా. అది ఈ నవలలో జరిగింది.హంబర్ట్ హంబర్ట్‌ది మానసిక వైకల్యం అనీ, లొలిత దానికి బలి అయిపోయిందనీ గ్రహించే పఠనం ఈ నవలకు దొరికిన ప్రతి సందర్భమూ నబొకొవ్ గెలుపే! హంబర్ట్ లొలిత అని పిలుచుకున్న పన్నెండేళ్ళ పిల్లకు నవలలో నబొకొవ్ పెట్టిన పేరు 'ఇశీశ్రీశీతీవం ఝఓవ' ఈ పేరుకు అర్థం, దాని మహత్వం తెలిసినవారు హంబర్ట్ హంబర్ట్ కన్నా నబొకొవ్ ఆరాకులు ఎక్కువ చదివాడని, హంబర్ట్ వంటి పైశాచిక ప్రవృత్తి అతనిది అసలే కాదని గ్రహిస్తారు.నవలను ముగింపులో ఒక సన్నివేశం ఉంటుంది. తన ప్రత్యర్థిని హత్య చేసి పారిపోతూ కారు ఫెయిల్ అవటం వల్ల ఒక కొండ మలుపులో ఆగిపోతాడు హంబర్ట్ హంబర్ట్. ఆ కొండ పక్కనే లోయ. అది సాయంత్రం సమయం. లోయలోకి తొంగిచూస్తే ఒక చిన్న టౌన్‌షిప్. అక్కడ నుండి అతనికి కనపడేది: "ఇళ్ళ నిర్దుష్టనిర్మాణాకృతులు, స్పష్టంగా వీధులు, పచ్చటి తలల చెట్లు, ఊరి చివర ముదురు రంగువీ లేత రంగువీ పంటపొలాలు, పోకవక్క రంగులో కొండలు... ఆ వర్ణాలన్నీ పరస్పర సాహచర్య సంతోషాన్ని అనుభవిస్తూ ఉన్నాయి..." (అక్కడ అంతా అన్నీ ఒక క్రమపద్ధతిలో ఉన్నాయి, ఆ వ్యవస్థలో ఉన్న ఒక స్వస్థతను గ్రహిస్తున్నాడు హంబర్ట్ హంబర్ట్.) కానీ వీటన్నిటినీ మించి ఒక శబ్దం వినపడుతుంది హంబర్ట్‌కు: "నేను విన్నది మరేదో కాదు, ఆడుకుంటున్న పిల్లల మధురసంగీతం. అప్పుడు గాలి ఎంత తేటగా ఉందంటే లోయలో శబ్దాలను ఒక పారదర్శక తెరలాగా మోసు కొస్తోంది వాటిని, కొన్ని గంభీరంగా ఉన్న గొంతులు, మంద్రంగా కొన్ని గొంతులు... అవన్నీ కలిసిపోయి వినిపిస్తూ ఉన్న ఆ సామూహిక స్వరాల ఆవిరితెరలో, మధ్యమధ్యలో స్పష్టంగా ఒక నవ్వు, బేస్‌బాల్ బేట్ విదిలింపు, బొమ్మరైలు లాగుతున్న చప్పుడూ వినపడుతున్నాయి. ఆ శ్రావ్యమైన శబ్దాన్ని వింటూ ఉండిపోయాను, తెరలు తెరలుగా అప్పుడొకటీ అప్పుడొకటీ మెరుపుల్లా ఒక పిల్లో పిల్లవాడో సంతోషంతో వేస్తున్న కేకలు, వాటికి నేపథ్యంగా మెల్లని మాటల ధ్వని... ఉన్నట్టుండి ఒక విషయం బాణంలా గుచ్చుకుంది, లొలిత నా పక్కన లేదన్న విషయం కాదది, కింద లోయనుంచి వినవస్తున్న ఆ సందోహపు ఏకతాళంలో లొలిత గొంతు లేదు కదా అనే స్పృహ." ఈ వచనం కాళిదాసు స్థాయిది. షేక్స్‌స్పియర్ స్థాయిది, మనకు మనసొప్పకపోయినా ఒప్పుకోవాల్సిన మాట. పంచేంద్రియాలలో ఒక్కొక్కటీ తక్కిన నాలుగు ఇంద్రియాల పని కూడా చేసే కవి తప్ప రాయలేడు ఇలా. ("హత్యలు చేసేవాడు చక్కని వచనమూ రాయగలడు" అని హంబర్ట్ ప్రగల్భం!)కవిత్వ ప్రతిభ సరే, చివర్లో వచ్చిన ఈ స్పృహకు; స్వర్గతుల్యమైన బాల్యాన్ని ఆ పన్నెండేళ్ళ పిల్లకు లేకుండా చేసానన్న ఈ స్పృహకు, మూలాలు ఎక్కడ ఉన్నాయి? హంబర్ట్ హంబర్ట్ పైశాచికత్వంలోనా? నబొకొవియన్ సెన్సిబిలిటీ నిద్రలేపిన హంబర్ట్ లోని మానవత్వంలోనా?

**హైగీలియన్ సింథసిస్ అనవచ్చా దీన్ని కూడా!**కలం తన చేతిలోనే ఉంది అనుకున్న హంబర్ట్ హంబర్ట్ పాత్ర చేత, చివరికైనా తను చేసిన పాపం తనకు తెలిసివచ్చే విధంగా కథనాన్ని కొండమలుపు తిప్పింది ఎవరు? హంబర్ట్ హంబర్ట్ నడత, అది వాడి అఅర్ఐఅష్; దాని కథను తనకు నచ్చినవిధంలో చెప్పిన హంబర్ట్‌లోని నెరేటర్‌ది అత్‌వశ్రీశ్రీఅస్త్రవఅఎవ;

ఆ తెలివిని జాగరూకతతో తన పర్యవేక్షణలో ఉంచుకున్నది రచయితగా నబొకొవ్ తాలూకు ఒఱఎఎశీఎ. మొదటినుండీ నెరేషన్‌ను తన అధీనంలో ఉంచుకున్న నెరేటర్ చివరకు రచయితను గెలవనిచ్చిన నవల ఇది.

# నెట్టింట వల.. నట్టింట విలవిల

### డాలర్ ట్రేడింగ్ పేరుతో మోసం

### ఆన్‌లైన్ ద్వారా లక్షల వసూలు

**అరకులోయ బ్యూరో చీఫ్ జూలై 19 నంది పత్రిక** ఎంత? ఓ యాభై వేలో.. లక్ష రూపాయలో ఉంటే చాలు.. ఇదంతా ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెడితే.. డాలర్లయిపోతాయి. రెండు నెలల్లో రెట్టింపు సొమ్ము చేతికొస్తుంది. అదృష్టం బాగుంటే మూడింతలు కూడా కావచ్చు. అంతా డాలర్ మహిమ. మన పక్కాళ్లోనే బోలెడుమంది పెట్టుబడి పెట్టారు. ఈ మాటలు వింటే పేద, సాధారణ మధ్య తరగతి జీవులు ఎంతో కొంత ఆశపడతారు. అదే ఆర్థిక అంశాలపై అతి తక్కువ అవగాహన ఉండే గిరిజనులైతే ఇట్టే నమ్మేస్తారు. ఇదే ఇప్పుడు అరకులోయ ప్రాంతంలో మోసగాళ్లు విసురుతున్న డాలర్ల వల. మాయగాళ్ల మాటలు నమ్మి కష్టార్జితంతోపాటు అప్పులు చేసి మరీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్ పేరుతో జరుగుతున్న గొలుసుకట్టు దోపిడీకి డబ్బులు ధారబోస్తున్నారు. అరకులోయ సర్కిల్ పరిధిలోని అరకులోయ, డుంబ్రిగుడ, అనంతగిరి మండలాల్లో ఎంతోమంది వేలం వెర్రిగా పెట్టుబడులు పెడుతున్నారు.

**ఇద్దరిని అదనంగా చేరిస్తే...** ఈ ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసంలో రూ. 50 వేలను ప్రారంభ పెట్టుబడి పెట్టడంతోపాటు మరో ఇద్దరిని ఇందులో చేర్పించాలి. ట్రేడింగ్‌లో చేరిన తర్వాత కొద్ది రోజులకే మరింత సొమ్ము తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని చెబుతున్నారు. వేరెవ్వరినీ చేర్పించకపోయినా రూ. 50 వేలు పెట్టుబడి పెట్టిన వారికి రెండు రోజుల తర్వాత రోజుకు రూ. 200 చొప్పున వారి ఖాతాలో చేరుతుందని, ఈ సొమ్మంతా డాలర్ల రూపంలోకి వెళ్తుందని నమ్మబలుకుతున్నారు. ఇప్పటికే అరకులోయలోని పలు వృత్తుల్లో ఉన్న వారు లక్షలాది రూపాయల సొమ్మును పెట్టుబడిగా పెట్టారు. వీరంతా వారివద్దకి వచ్చేవారిని ట్రేడింగ్‌లో చేరుస్తున్నారు. ఇలా వేలాదిమంది ఈ యాప్ ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో చేరారు.సొంతంగా పెట్టుబడి పెట్టడంతోపాటు మరో ఇద్దరిని సభ్యులుగా చేరిస్తే మొదటి వ్యక్తి ఖాతాలో రూ. 20 వేలు జమవుతుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. తర్వాత ప్రతి నెలా రూ. 10 వేల చొప్పున ఖాతాలోకి వస్తుందని పేర్కొంటున్నారు. ఖాతాలో డాలర్ల రూపంలో సొమ్ము చేరుతుందని.. దీనిని రూపాయల్లోకి మార్చుకోవాలంటే 20 శాతం కమీషన్‌గా చెల్లించాల్సి ఉంటుందని.. నగదు డిపాజిట్ అయ్యే వ్యక్తుల ఖాతాలో చేరుతున్న సొమ్ములో 50 శాతం కనీస నిల్వగా ఉంచాలని నిబంధనలు పెడుతున్నారు. ఈ యాప్‌పై స్థానికంగా విస్తృతంగా ప్రచారం జరుగుతుండటంతో మధ్య తరగతి వ్యక్తులతో పాటు ఉద్యోగులు అధికశాతం మంది పెట్టుబడి పెట్టారు. ఈ యాప్ నిర్వాహకులు ఎవరు.. అనే వివరాలు బయటకు రానీయడం లేదు. కేవలం ఫోన్‌లో మాట్లాడటం ద్వారానే పెట్టుబడులు పెట్టేలా చేస్తున్నారు. తమకు తెలిసిన వారిని చేర్పిస్తే మరింత లాభం వస్తుందనే ఆరాటంలో ఈ ఊబిలోకి లాగుతున్నారు తప్ప ఇదెంతవరకు విశ్వసనీయం అనే కోణంలో చాలామంది ఆలోచించడం లేదు. దీనిపై అరకులోయ ఎస్పై మల్లేశ్వరరావును వివరణ కోరగా.. ఆన్‌లైన్ ట్రేడింగ్‌కి సంబంధించి ఇంతవరకు బాధితులు తమను ఆశ్రయించలేదని చెప్పారు. ఫిర్యాదు వస్తే విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మూడుసెంట్ల ఇళ్ల స్థలంతో పాటు సంక్షేమ అంశాలపై చర్యలు తీసుకుంటాం: మంత్రి పొంగూరు నారాయణ

### ఏపీఎంఎఫ్ నెల్లూరు జిల్లా సమావేశంలో హామీ




**నెల్లూరు, బ్యూరో చీఫ్ జూలై 19 నంది పత్రిక** రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరులో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, ప్రతి అర్హ జర్నలిస్టుకు మూడుసెంట్ల ఇళ్ల స్థలం కల్పించే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.ఏపీఎంఎఫ్ వ్యవస్థాపకుడు ఢిల్లీ బాబురెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమకు పూర్తి అవగాహన ఉందన్నారు. వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో కూడా చర్చించి జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తామని చెప్పారు.జర్నలిస్టులకు విద్య, ఆరోగ్య రంగాల్లో రాయితీలు, కుటుంబ సభ్యులకు సంక్షేమ పథకాల విస్తరణ వంటి అంశాలపై కూడా ప్రభుత్వంతో చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిలేటి, కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు, నంద్యాల జిల్లా కన్వీనర్ నాగవర్ధన్ రెడ్డి, కో–కన్వీనర్ శివకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అరణ్య స్వప్నం

ఆదిమ శతాబ్దాల గర్భగుడిలో మనిషి అడవిని విడిచి ఏ తీరానికీ ప్రయాణించలేదు. సహస్ర వృక్షాల చైతన్యమే రూపం మార్చుకుని నరరూపమై నడిచింది. ఇప్పటికీ మన అస్తిత్వపు ఎముకల లోతుల్లో వృక్షాల శతాబ్దాల ఆయుష్షు నిద్రిస్తోంది. ధమనుల రుధిరధారల్లో తొలి తొలకరి వర్షాల సువాసన తన ప్రాచీన జ్ఞాపకాలను మోస్తూనే ఉంది. ఎప్పుడో ఒక దశలో మనం పటాలు గీశాం. స్వార్థాల పదునైన అంచులతో భూమి గుండె మీద రేఖలు చెక్కాం. దేశాలు పుట్టాయి. మతాలు గోడలయ్యాయి. జాతులు కంచెలయ్యాయి. యాజమాన్యాలు నేలపై పేర్లు రాశాయి. భూమి వాటిలో దేన్నీ జ్ఞాపకం పెట్టుకోలేదు. ప్రతి సరిహద్దు కొంతకాలానికి గడ్డితో కప్పబడింది. ప్రతి కంచె మీద పక్షులు ఒకే స్వరంతో వాలాయి.ఒక నిబిడ రాత్రి కాలాతీత అరణ్యాల అంతరాళం నుంచి ఒక పులి గాండ్రింపు లేచింది. ఆ శబ్దం చెట్ల మధ్యగా, కొండల మీదుగా, మనిషి తన ఆత్మ చుట్టూ పేర్చుకున్న ఇనుప గోడలను దాటి అంతరంగంలోకి దిగింది. శతాబ్దాలుగా మూసివున్న ఒక అంతర్గర్భ ద్వారం నెమ్మదిగా తెరుచుకుంది. పులి అడవిలో సంచరించే శరీరాన్ని దాటి, భయాన్ని అధిగమించిన ప్రతి సత్యం ధరించిన రూపంగా నిలిచింది. పులి చర్మం మీద నల్లటి చారలు కాలం తన దంతాలతో చెక్కిన గాయాల భాష. ప్రతి చారలో ఒక ఆదివాసి గీతం ఇంకా పూర్తికాక మిగిలి ఉంది. ప్రతి అడుగులో గొడ్డలికి బలైన వృక్షాల నీడ నడుస్తోంది. ప్రతి చూపులో హత్యకు గురైన నది తన ప్రవాహాన్ని తిరిగి గుర్తు చేసుకుంటోంది. ఆ కళ్లలో యుగాల జ్ఞాపకం తన స్వంత అరణ్యాన్ని వెతుక్కుంటోంది. ఒక పులిని చూస్తున్న కళ్లకు ఒక అడవి కనిపిస్తుంది. కవిత్వం అదే చూపులో భూమిని కోల్పోయిన గిరిజన గుండె చప్పుడును వింటుంది. తన మాతృభాషను మౌనంలో దాచుకున్న శిశువు శ్వాసను చూస్తుంది. అనంత ఆకాశాన్ని వెతుక్కుంటూ తిరిగే పక్షి చివరి వలయాన్ని చదువుతుంది. పులి వెనుక వేల సంవత్సరాల అరణ్య సంస్కృతి తన అదృశ్య పాదముద్రలను మోస్తూ వస్తుంది. మనిషి నాగరికత తన విజయాలను రాతి గోడల మీద చెక్కుకుంది. అడవి వాటిని నిశ్శబ్దంగా నాచుతో కప్పేసింది. చెట్లు పడిపోయాయి. నదులు కాంక్రీటు గొంతుల్లో నెమ్మదిగా శ్వాసించడం నేర్చుకున్నాయి. పర్వతాలు ధూళిగా మారి గాలిలో కలిశాయి. గాలి కూడా ఒక రోజు ధరతో కొలవబడింది. ఆ సమయాన పులి చూపు మాత్రం మార్కెట్ భాషను తిరస్కరించలేదు.. దానిని ఎప్పుడూ నేర్చుకోనేలేదు.

ప్రకృతి తన చరిత్రను ఆకుల మీద రాస్తుంది. గాలిలో పలుకుతుంది. ఎండిపోయిన నదీగర్భాల్లో దాచిపెడుతుంది. వినగలిగిన ప్రతి హృదయంలో ఒకే వాక్యం మెల్లగా మొలుస్తుంది. మనిషి తనలో మిగిలి ఉన్న అరణ్యాన్ని ప్రతిరోజూ కొద్దికొద్దిగా ఖననం చేస్తున్నాడనే స్పృహ.ఒక ఉదయం పులి నగరంలోకి ప్రవేశించదు. అడవి కూడా వలస రాదు. కాంక్రీటు సమాధుల మధ్య నిలబడ్డ మనిషి తన కళ్లలోంచి అదృశ్యమవుతున్న చివరి పచ్చని ఆకును చూస్తాడు. భూమి సాక్షిగా నిలుస్తుంది. గాలి మౌనంగా దాటిపోతుంది. ప్రతిధ్వని మాత్రమే మనిషిని అతనికి తిరిగి పరిచయం చేస్తుంది.అడవిని ప్రేమించడం మనిషిలో ఇంకా జీవించి ఉన్న కరుణకు ఆశ్రయం నిర్మించడం. పులిని కాపాడడం భూమి ఇంకా కలలు కనగలదనే విశ్వాసాన్ని జీవించి ఉంచడం. ప్రతి అడవిలో ఒక భవిష్యత్తు మొలుస్తుంది. ప్రతి పులిలో ఒక నాగరికత తన మనస్సాక్షిని ఎదుర్కొంటుంది.మన చర్మం అనంత కాలం రాసుకున్న తాత్కాలిక వాక్యం. మన శరీరం కాస్మిక్ గాలి వచ్చి కూర్చునే చైతన్య కిటికీ. వర్షం తన ఆదిమ జ్ఞాపకాలను దాచుకునే తడి నేల. నక్షత్రాలు తమ కాంతిని భద్రపరుచుకునే నిశ్శబ్ద అరణ్యం. మనిషి తనలోని అరణ్యాన్ని మరచిపోయిన ప్రతిసారీ ప్రపంచం కొద్దిగా చీకటిని సేకరిస్తుంది. తనలోని అరణ్యాన్ని తిరిగి స్పృశించిన ప్రతిసారీ ఒక పులి గాండ్రింపు రక్తంలో వినిపిస్తుంది. ఆ గాండ్రింపు భయాన్ని దాటి జ్ఞాపకంలో నివసించే ఆదిమ ప్రతిధ్వని. భూమి తనను తాను గుర్తుపట్టుకునే క్షణం. మనిషి జీవజాతుల మధ్య మరోసారి తన స్థానాన్ని గుర్తుచేసుకునే అనంత అరణ్య స్వప్నం.

## జానీమాస్టర్ వివాదం పరిష్కారం... నిషేధం ఎత్తివేసిన ఫెడరేషన్

టాలీవుడ్ డ్యాన్సర్స్ అసోసియేషన్‌లో కొన్నాళ్లుగా కొనసాగుతున్న వివాదానికి ఫిల్మ్ ఫెడరేషన్ మధ్యవర్తిత్వంతో శుభం కార్డు పడింది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై విధించిన శాశ్వత నిషేధాన్ని ఫెడరేషన్ అధికారికంగా ఎత్తివేసింది. సినీ పెద్దలు మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ చొరవ చూపడంతో ఈ సమస్య సామరస్యంగా పరిష్కారమైంది. ఆదివారం ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం జరిగింది. ఈ భేటీకి దర్శకులు, నిర్మాతల మండలి ప్రతినిధులతో పాటు జానీ మాస్టర్, డ్యాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలత హాజరయ్యారు. వివాదానికి దారితీసిన పరిస్థితులపై జానీ మాస్టర్, సుమలత ఇచ్చిన వివరణతో ఫెడరేషన్ సంతృప్తి వ్యక్తం చేసింది. అనంతరం జానీ మాస్టర్‌పై విధించిన నిషేధాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.ఈ సందర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ, ఈ వివాదం కారణంగా ఎంతో మంది డ్యాన్సర్లు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న మెగాస్టార్ చిరంజీవికి, అండగా నిలిచిన నందమూరి బాలకృష్ణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిరంజీవి స్వయంగా తనతో, శేఖర్ మాస్టర్‌తో మాట్లాడి సమస్యను అర్థం చేసుకున్నారని, బాలకృష్ణ కాకినాడ నుంచి ఫోన్ చేసి సర్దుకుపోవాలని సలహా ఇచ్చారని వివరించారు.అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ, డ్యాన్సర్ల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డ్యాన్సర్లు ఇచ్చే రూ.100 చందాతోనే అసోసియేషన్ నడుస్తోందని, కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. సమస్య పరిష్కారానికి సహాయం చేసిన చిరంజీవికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇది తమ కుటుంబ సమస్య అని, ఇప్పుడు అంతా సద్దుమణిగిందని నిర్మాతల మండలి ప్రతినిధులు అన్నారు. అసోసియేషన్ నుంచి రాజీనామా చేసిన సభ్యులంతా తిరిగి కలిసికట్టుగా పనిచేస్తారని ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న జనరల్ సెక్రటరీపై చర్యల విషయంలో ఈ నెల 26న జరిగే జనరల్ బాడీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇకపై సుమలత నాయకత్వంలోనే డ్యాన్సర్స్ అసోసియేషన్ కార్యకలాపాలు కొనసాగుతాయని ఆయన తేల్చిచెప్పారు. దీంతో యూనియన్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు పూర్తిగా తొలగిపోయాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com